RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,267 | పేజీలు -12 | గురువారం - 22 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

LGTV

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

2లో

ఉగ్రవాదాన్ని భారత్ ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ నిరాధారణ ఆరోపణలు

పాకిస్థాన్‌లో అస్థిరత సృష్టించేందుకు 'అజిత్ డోభాల్ డాక్ట్రిన్' అమలు చేస్తోందని విమర్శ

అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం

2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం

- శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం
- సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం
- అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది"
- దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు

హైదరాబాద్: విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మిగతా 2 లో

డంప్‌యార్డుపై పోరు..

ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు

హైదరాబాద్: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

అమెరికాలో నిత్యం జరుగుతాయి భారత్‌లో నిరసనలపై మార్కో రూబియో

2లో

- భారత్‌లో నిరసనలపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పందన
- ప్రజాస్వామ్యంలో నిరసనలు సహజమని, అమెరికాలోనూ రోజూ జరుగుతాయని వ్యాఖ్య
- దేశ అంతర్గత విషయాల్లో తాను జోక్యం చేసుకోబోనని స్పష్టీకరణ
- లిఫ్టినింగ్ సూపర్‌పవర్‌గా భారత్‌ను కొనియాడిన రూబియో

2లో

తెలంగాణకు బీసీ సీఎం..

కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య


2లో

ఎన్నికల బరిలోకి కవిత పార్టీ..

తొలి ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీకాంత్ గౌడ్

- తొలిసారి ఎన్నికల బరిలోకి తెలంగాణ రక్షణ సేన
- వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ శ్రీకాంత్ గౌడ్
- దసరా పండుగ సందర్భంగా అభ్యర్థిని ప్రకటించిన కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన పార్టీ తరఫున తొలి ఎన్నికల అభ్యర్థిని ప్రకటించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి

'చెప్పాం.. చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

స్థానిక ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- 'చెప్పాం.. చేస్తున్నాం'.. స్థానిక ఎన్నికలకు చంద్రబాబు కొత్త నినాదం!
- రెబల్స్‌గా నామినేషన్లు వేస్తే సస్పెన్షన్ తప్పదని కలిన హెచ్చరిక
- కూటమి పార్టీలతో సమన్వయంతో పనిచేసి మిత్రధర్మాన్ని పాటించాలని సూచన
- టికెట్ రాని నేతలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై మిగతా 2 లో

2లో

అమెరికా-పాక్ దోస్తీ.. భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

- భారత్‌తో బంధానికి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో హామీ
- వాణిజ్య ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- పాక్‌తో సంబంధాలు ఘర్షణల నివారణకు ఉపయోగపడతాయని వెల్లడి

'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం..

శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మిగతా 2 లో

2లో

సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- 19 మున్సిపాలిటీల్లో గెలుస్తామన్న పెద్దిరెడ్డి
- నామినేషన్ల ప్రక్రియలో తమ అభ్యర్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపణ
- మిథున్ రెడ్డిపై ఐదు కేసులు పెట్టారని మండిపాటు

జగన్ కు షాక్.. సొంత జిల్లాలో టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు

2లో

- వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి ఎదురుదెబ్బ
- రాయచోటి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వంటి కీలక స్థానాలు టీడీపీ వశం
- నామినేషన్లను అడ్డుకున్నారంటూ వైసీపీ ఆరోపణలు

కడప: రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుని

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

‘చెప్పాం.. చేస్తున్నాం’ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నేడు పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీలతో సమన్వయంపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే రెబెల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తుచేశారు. ‘చెప్పాం.. చేస్తున్నాం’ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా వివరించాలని ఆయన నేతలకు పిలుపునిచ్చారు. కూటమిలోని జనసేన, బీజేపీ పార్టీలతో పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాఫీగా, సామరస్యపూర్వకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిత్రధర్మాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, జనసేన, బీజేపీలకు కేటాయించిన స్థానాల్లో కూడా రెబెల్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నొక్కిచెప్పారు. టికెట్లు ఆశించి భంగపడిన నేతలకు భవిష్యత్తులో నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి రెబెల్స్‌గా నామినేషన్లు వేస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారు వెంటనే తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని అల్టిమేటం జారీ చేశారు. ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులను ఎంపిక చేయాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

జగన్ కు షాక్.. సొంత జిల్లాలో టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు

కడప: రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుని రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. ఈ విజయాలతో జిల్లాపై టీడీపీ పట్టు సాధించినట్లయింది. తాజా పరిణామాల ప్రకారం... ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు, రాయచోటి, రాజంపేట, కమలాపురం మున్సిపల్ చైర్మన్ పీఠాలను టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. ముఖ్యంగా రాయచోటిలోని మొత్తం 44 వార్డులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకోవడం విశేషం. మిత్రపక్షమైన బీజేపీకి ఎర్రగుంట్ల మున్సిపాలిటీని కేటాయించి కూటమి ఐక్యతను చాటుకుంది. అంతేకాకుండా, జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల మున్సిపాలిటీపై కూడా టీడీపీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. అయితే, ఈ ఏకగ్రీవాలపై వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. అధికార కూటమి అక్రమాలు, దౌర్జన్యాలతో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుందని, కొన్నిచోట్ల నామినేషన్ పత్రాలను అక్రమంగా తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దాడులు, బెదిరింపులతో తమను ఎన్నికల నుంచి తప్పించలేరని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ విజయాలపై కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి స్పందిస్తూ... ఉమ్మడి కడప జిల్లాలో ప్రజలు సరికొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పరిణామాలు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు కడప జిల్లా రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు సంకేతంగా నిలుస్తున్నాయి.

జనసేన అభ్యర్థన.. రెండు గుర్తులను తొలగించిన ఎన్నికల సంఘం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న వేళ, రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనసేన పార్టీ చేసిన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే గుర్తుల జాబితా నుంచి ‘బకెట్’, ‘పెన్ స్టాండ్’ గుర్తులను తాత్కాలికంగా తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తమ పార్టీ అధికారిక గుర్తు అయిన ‘గాజు గ్లాసు’ను ఈ రెండు గుర్తులు పోలి ఉన్నాయని, దీనివల్ల ఓటింగ్ సమయంలో ఓటర్లు గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని జనసేన పార్టీ ప్రతినిధులు ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. గత ఎన్నికల అనుభవాలను ఉటంకిస్తూ, ఓటర్లలో ఎలాంటి అయోమయం లేకుండా ఎన్నికలు పారదర్శకంగా జరగాలని కోరారు. జనసేన వాదనను పరిశీలించిన ఎస్ఈసీ, ఓటర్ల స్పష్టతకు ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రిటర్నింగ్ అధికారులు స్వతంత్రులకు గుర్తులు కేటాయించేటప్పుడు ఈ రెండు గుర్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ కేటాయించవద్దని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల సంఘం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల జనసేన వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఏపీ మున్సిపల్ ఎన్నికలు: ఎస్ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు, అభ్యర్థుల జాబితా వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల గడువును పొడిగించేందుకు నిరాకరించిన ధర్మాసనం, వైసీపీ ఫిర్యాదు చేసిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రం పరిశీలన జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించింది. దీంతో పాటు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25వ తేదీకి వాయిదా వేసింది. తమ అభ్యర్థులను 19 చోట్ల నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, హింసకు పాల్పడ్డారని ఆరోపిస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని, ఈ ప్రక్రియకు విఘాతం కలుగుతుంటే రాజ్యాంగ కోర్టులు మౌనంగా ఉండలేవని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో వాటిని పరిశీలించి, నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించాలా వద్దా అనే దానిపై రేపటి లోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఎదుట నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని సూచించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై అక్టోబర్ 27న తమకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయంపైనే కేంద్రీకృతమైంది.

అమెరికా నుంచి తిరిగివస్తున్న ఐటీ నిపుణులు.. ప్రధాని మోదీకి విజయసాయి రెడ్డి కీలక విజ్ఞప్తి!

అమరావతి: అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తున్న ఐటీ నిపుణుల ప్రతిభను దేశాభివృద్ధికి సమర్థంగా వినియోగించుకోవాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక సోషల్ మీడియా పోస్టులో తన అభిప్రాయాలను పంచుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన నూతన విధానాల కారణంగా ఇప్పటికే 12,700 మందికి పైగా భారతీయ ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగి వచ్చారని, ఈ సంఖ్య ఇంకా పెరుగుతోందని విజయసాయి రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. ఇది కేవలం రివర్స్ మైగ్రేషన్ కాదని, ఎంతో విలువైన ప్రపంచ స్థాయి అనుభవం, మేధో సంపద తిరిగిరావడంగా చూడాలని ఆయన అన్నారు. ఈ పరిణామం భారత్‌కు ఒక గొప్ప అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని కోరారు. తిరిగి వస్తున్న నిపుణులకు ప్రపంచ స్థాయి దేశీయ కంపెనీలను స్థాపించి, నడిపించే సత్తా ఉందని విజయసాయి రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నాయకత్వంలో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే క్రమంలో వీరు విలువైన ఆస్తిగా మారతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేధో సంపదను సరైన మార్గంలో ఉపయోగించుకుని, భారత సాంకేతిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చాలని ఆయన సూచించారు.

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్ఠులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

‘రప్పా రప్పా’ అంటూ రౌడీయిజం చేస్తే సహించం.. శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన ‘పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. “ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు” అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులు

రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. “భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను” అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. “ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్” అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో ‘ఈగల్’ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ‘షహీద్ పుస్తక్ టోలీ’, ‘అమరులు వారు’ పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం

హైదరాబాద్: విడతలవారీగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మారుతున్న నేర స్వభావాలు, సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీసు అమరవీరుల స్మారక దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శాంతి భద్రతల ప్రాధాన్యత, పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. “పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎంతో భావోద్వేగమైన రోజు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరులకు నివాళులు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేనివి. అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది” అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ, “వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ హృదయపూర్వక నివాళులు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని” అన్నారు. “ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లల చదువు, భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుంటుంది” అని చెప్పారు. “రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు ఒక్కటే సరిపోవు. రోడ్లు భవనాలు నిర్మిస్తే అభివృద్ధి కాదు. ప్రజలు నిర్భయంగా జీవించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, ఐటీ, పర్యాటకం అభివృద్ధి చెందాలంటే.. శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే ప్రజా ప్రభుత్వం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పోలీసు శాఖను బలోపేతం చేయడానికి 2025 అక్టోబర్ నాటికే దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లు ఎస్ఐలను నియమించాం. సిబ్బంది కొరతను తగ్గించడానికి కొత్త నియామకాలు చేపడుతున్నాం. 2026లో పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతించాం. విడతలవారీగా భర్తీ చేసుకుంటూ 2028 లోగా పోలీస్ శాఖలో అన్ని భర్తీ చేసి పోలీసు శాఖలో సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తాం. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎన్నడూలేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచాం. విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు గతంలో రూ. 40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దాన్ని ఏకంగా రూ. 1 కోటికి పెంచాం. హెడ్-కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు గతంలో రూ. 45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ. 1 కోటికి పెంచాం. ఎస్ఐలకు రూ. 45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 50 లక్షలు ఉంటే దీనిని రూ. 1.25 కోట్లకు పెంచాం. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 50 లక్షలు ఉంటే రూ. 1.50 కోట్లు పెంచాం.

ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు 1 కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ. 2 కోట్లకు పెంచడం జరిగింది. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం. మరింత ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి త్యాగాలను గుర్తించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత. అమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఇంటి స్థలం ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నాం. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లను అమలు చేస్తున్నాం. భద్రత సంక్షేమ నిధి నుంచి రూ 16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ. 8 లక్షల అందించాలని నిర్ణయించాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం. ఈ ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నా. హోంగార్డుల వైద్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. హోదా ఏదైనా ప్రతి ఒక్కరి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది. పోలీసు శాఖలో హోంగార్డు స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలు చదువుకోవడానికి రంగారెడ్డి జిల్లా మంచిరేవుల ప్రాంతంలో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం” అని ముఖ్యమంత్రి గారు వివరించారు. “డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీ గారిని అభినందిస్తున్నా. కల్తీ ఆహారంపై ఉక్కుపాదంతో అణచివేసేందుకు కొత్తగా టీజీ సేఫ్‌ను ప్రారంభించాం. అలాగే, షీ-టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం. మహిళలకు అండగా నిలవాలనే సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ‘‘ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఫర్ ఎ బెటర్ టుమారో’’ కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించాం. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన -- తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించాం” అని చెప్పారు. “పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేం. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు. మీకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. పోలీసు శాఖ అండగా ఉంటుంది. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది” అని భరోసానిచ్చారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట.. మీ క్రమశిక్షణే మీ బలం. మీ నిజాయితీయే మీ గౌరవం. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరులను గౌరవించడమంటే కేవలం నివాళులు అర్పించడం కాదు. అమరుల త్యాగాలను గౌరవించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం కూడా అంతే ప్రాధాన్యమైనవి. ఫ్రెండ్లీ పోలిసింగ్ అమలు చేసే విషయంలోనే అసలు విషయం దాగి ఉంది. సమస్య పరిష్కారమవుతుందని పోలీసులపై నమ్మకంతో వచ్చే సామాన్యులతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలి. క్రిమినల్స్‌తో కఠినంగా వ్యవహరించాలి” అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ గారితో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తమ పార్టీకి ఎంతో బూస్ట్ ఇచ్చాయని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పు నేపథ్యంలో 19 మున్సిపాలిటీలలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియలో వైసీపీ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. తమ వారిని నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, గందరగోళం సృష్టించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు సులభంగా నామినేషన్లు వేసేందుకు పోలీసులు సహకరించారని విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్త

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమ్మ రెండెడ్డి

పుల్లారెడ్డి స్వీట్ హౌస్ అధినేత బండ శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్గొండ పుల్లారెడ్డి స్వీట్ హౌస్ అధినేత బండ శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం నల్గొండలోని వారి నివాసానికి వెళ్లి, శ్రీనివాస్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ రెడ్డి, బీరవెల్లి గోపాల్ రెడ్డి, పాదూరి ఇంద్ర సేన రెడ్డి, యామ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రామకృష్ణ అన్న కుటుంబంలో ఘనంగా దసరా ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు..

కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి) : దసరా పండుగను పురస్కరించుకుని రామకృష్ణ అన్న కుటుంబ సభ్యులు శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులంతా కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందారు. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా అమ్మవారి అనుగ్రహం తమ కుటుంబంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉండాలనిఆకాంక్షించారు.ప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ దసరా వేడుకల్లో పాల్గొనడంతో ఇంటిల్లిపాది సందడి నెలకొంది. భక్తి, సంప్రదాయం, ఆప్యాయతల కలయికగా రామకృష్ణ అన్న కుటుంబంలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి.

టి ఐ సి సి ఐ తెలంగాణ రాష్ట్ర చాప్టర్, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఎన్. బాలు మహేంద్ర నాయక్ నియామకం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తెలంగాణ రాష్ట్ర చాప్టర్ తరఫున రాష్ట్ర కోఆర్డినేటర్‌గా శ్రీ ఎన్. బాలు మహేంద్ర నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా టి ఐ సి సి ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ధరావత్ చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ధరావత్ మాట్లాడుతూ, గిరిజన పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు మరియు యువతకు వ్యాపారాభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, పరిశ్రమల స్థాపన, మార్కెటింగ్ మరియు వెండర్ డెవలప్‌మెంట్ అవకాశాలను అందించడంలో టి ఐ సి సి ఐ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమితులైన ఎన్. బాలు మహేంద్ర నాయక్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా టి ఐ సి సి ఐ కార్యక్రమాల విస్తరణకు, గిరిజన పారిశ్రామికవేత్తలను సంఘటితం చేయడానికి, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక ప్రోత్సాహక పథకాలను అర్హులైన వారికి చేరవేయడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.గిరిజన పారిశ్రామికవేత్తల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం మరియు పారిశ్రామిక సాధికారతే టి ఐ సి సి ఐ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జమ్మి వృక్షం కు పూజలు

గ్రామాలలో దసరా సంబరాలు..

చేతిలో జమ్మితో అలనాటి ఆత్మీయ ఆలింగనం. . ..

ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు మన నాగరికత కు చిహ్నం..

లోకల్ గైడ్ న్యూస్ 20 కొండుర్గ్ : రంగారెడ్డి జిలా కొందుర్గ్, మండలంలోని బైరం పల్లి గ్రామంలో దసరా సంబరాలను చక్కగా అన్న దమ్ముల ఆత్మీయత ఆలింగనం అమ్మ అక్కల ఆత్మీయ. పలకరింపులతో దసరా ఉత్సవం కన్నుల పండుగల వీనుల విందుల జరుపుకున్నారు.షమీ షమీ యథే పాపం శమీ షమీ శత్రు నాశనం అర్జునషయా ధనుర్ధరి రామస్య ప్రియ దర్శనం.అంటూ అలాంటి సంకృతి నెమరు వేస్తూ గ్రామ ప్రజలు ఊరేగింపుగా గ్రామ చివరన గల వ్యవసాయ పొలంలో నీ జమ్మి వృక్షం వద్దకు చేరుకొని ప్రాచీన సంస్కృతిలో బాగంగా పూజలు చేసి శ్రీరామ నామ స్మరణ అనంతరం జమ్మి సేకరించి ఒకరికి ఒకరు చేతుల్లో చేతి వేసి ఆత్మీయ అనురాగాలు గుర్తుకు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ ను ఘనంగా జరుపుకుంటారు ఈకార్యక్రమంలో చిన్న బొక్కి శ్రీకాంత్ ,చిన్నబిక్కి ప్రసాద్ కంది వనం యాదగిరి భాస్కర్ బోడ మల్లేష్ పోచయ్య వార్డ్ సభ్యులు ఖంది వనం రమేష్,చిన్న బొక్కి కృష్ణ నర్సింలు, చెన్నయ్య. సంజీవ్ కుమార్ రమేష్ పాల్గొన్నారు..

ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకం

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు.

విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం కర్తవనిష్ట

అంకితభావం ప్రతి ఒక్కరికి ఆదర్శం.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

పోలీస్ విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధత తో కూడిన పవిత్రమైన కర్తవ్యం.

ఎస్ పి శరత్ చంద్ర పవార్.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం.

ల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో పాటు,అమరవీరుల కుటుంబ సభ్యులు,అధికారులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.నల్లగొండ జిల్లాలో విధి నిర్వహణలో ఇప్పటివరకు 15 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని, దేశవ్యాప్తంగా ఈ ఏడాది 154 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని ఎస్పీ తెలిపారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేనివని, వారి సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, డీఎస్పీ కె. శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు,సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం...జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

మారుతున్న నేరాలకు అనుగుణంగా

ఆధునిక సాంకేతికతతో పోలీసింగ్

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు సన్మానం

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మృతి పరేడ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్

ఖమ్మం, అక్టోబర్-21: లోకల్ గైడ్ : పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లోని పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్, పోలీస్ కమీషనర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులను స్మరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం లడక్ సరిహద్దు ప్రాంతంలో ప్రాణ త్యాగం చేసిన వీరుల స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది పోలీస్ శాఖ నిత్యం ప్రదర్శించే నిబద్ధత, త్యాగం, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో ప్రగతికి తోడుగా ప్రజలకు భరోసా, రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యుల త్యాగాలను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాలని తెలిపారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా ఆధునిక పోలీసింగ్ : ప్రస్తుతం నేరాల స్వరూపం వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు సహా కొత్త తరహా నేరాలు వెలుగు లోకి వస్తున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీసింగ్ విధానాలను ఆధునీకరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో వినియోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధనలో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం రెండు ముఖ్యమైన విభాగాలని, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.

అమరవీరుల త్యాగాలు దేశానికి స్ఫూర్తి:

పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా సైనికులతో పోరాడుతూ దేశ సరిహద్దులను కాపాడే క్రమంలో 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. చివరి శ్వాస వరకు దేశ రక్షణ కోసం పోరాడిన వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుంటున్నామని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను నియంత్రించడం వంటి బాధ్యతలను పోలీసులు నిరంతరం నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో నక్సలిజం, తీవ్రవాద సమస్యలు తీవ్రంగా ఉండేవని, పోలీసుల నిరంతర కృషి, త్యాగాల ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లు శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా నలుగురు పోలీసు సిబ్బంది తమ ఇంటి స్థలాలకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు సంబంధిత ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, సాంబరాజు, నర్సింహారావు సిఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్‌కు జాలిగం రాకేష్ జన్మదిన శుభాకాంక్షలు

వచ్చే ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రి పదవి చేపట్టాలి

బిప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కేపీ వివేకానంద్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, 131వ డివిజన్ నాయకుడు, టీజీఎస్ఆర్టీసీ జీడిమెట్ల డిపో గౌరవ అధ్యక్షుడు జాలిగం రాకేష్ ఎమ్మెల్యే కూన వివేకానంద్ గౌడ్‌ను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలతో వరుస విజయాలు సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన కేపీ వివేకానంద్ గౌడ్

ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతూ, బస్తీల్లో మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న కేపీ వివేకానంద్ గౌడ్ రాబోయే ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో విజయం సాధించి, భవిష్యత్తులో మంత్రి పదవిని అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి హోదాలో మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సేవలందిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలితమ ప్రియతమ నాయకుడు కేపీ వివేకానంద్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని జాలిగం రాకేష్ కోరుకున్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం విజయవంతంగా కొనసాగాలని, ప్రజల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని నిరంతరం కృషి చేస్తూ, పేద ప్రజల అభ్యున్నతికి పెద్దపీట వేయాలని కోరారు.వచ్చే ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రి పదవి చేపట్టాలి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని జాలిగం రాకేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మరోసారి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని జాలిగం రాకేష్ ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండ్డి

మణికొండ డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు, రావణ దహనం

వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయకర్త వాసిరెడ్డి నరేష్

గండిపేట, అక్టోబర్ 21 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ డివిజన్ ఎంప్లాయీస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బతుకమ్మ వేడుకలు, రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన రావణ దహనం కార్యక్రమాన్ని స్థానికులు వీక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త వాసిరెడ్డి నరేష్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళలు, కాలనీ వాసులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ వేడుకలు మహిళల ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించడంతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయ దశమి సకల మానవాళికి అష్ట ఐశ్వర్యాలను కలిగించాలి

కొండుర్గు లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో

పిఎసిఎస్ చైర్మన్ తుమ్మలపల్లి అనిత జితేందర్ రెడ్డి

లోకల్ గైడ్ న్యూస్ 20 కొండుర్గ్ : జయదశమి పర్వదినం సందర్భంగా కొండుర్గు మండలం కేంద్రంలోని సుప్ర సిద్ధ లక్ష్మీనరసింహస్వామి నీ అమ్మ వారిని పి ఏ సి ఎస్ చైర్మన్ తుమ్మల పల్లి అనిత జితేందర్ రెడ్డి దర్శించుకున్నారు.. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఉమ్మడి మండల రైతాంగానికి ఆ భగవంతుని ఆశీర్వాదం మెండుగా కలగాలని కోరారు ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ చరిత్రకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ చైర్మన్ కావలి లక్ష్మయ్య ముదిరాజ్ పిఎసిఎస్ చైర్మన్ అనిత జితేందర్ రెడ్డికి అందజేశారు ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ గోపాల్ రాములు పాల్గొన్నారు..

ఘనంగా దసరా ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతి నిధి, 21 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన లేజర్ షో, బాణసంచా ప్రదర్శన, రావణ దహన కార్యక్రమాలను ఆయన వీక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

షాద్‌నగర్‌లో దసరా ఆత్మీయత

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

పండుగ శుభాకాంక్షలతో వెల్లివిరిసిన రాజకీయ ఆత్మీయత..

(లోకల్ గైడ్ షాద్ నగర్) : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌ను స్థానిక మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దసరా పర్వదిన శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకుంటూ కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. పండుగ పర్వదినాన ఇద్దరు సీనియర్ నాయకుల కలయికతో ఆ ప్రాంతంలో ఆత్మీయతతో కూడిన పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విజయదశమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని వారు ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖశాంతులతో, సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. దసరా పర్వదిన వేళ చోటుచేసుకున్న ఈ మర్యాదపూర్వక కలయిక నాయకుల మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలను చాటిచెప్పింది.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా ఉంటాయి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 21 లోకల్ గైడ్ : విధి నిర్వహణలో దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్రతో కలిసి కలెక్టర్ పుష్పగుచ్ఛాలు సమర్పించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారు చూపిన ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అమరులయ్యారని గుర్తుచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించే సంస్మరణ కార్యక్రమాలు సమాజంలో దేశభక్తి, సేవాభావం, విధి పట్ల నిబద్ధతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, డీఎస్పీలు ఎస్. మధుసూదన్, పి. విట్టల్ రెడ్డి, ఎస్. శ్రీనివాసరావు, గట్టుమల్లు, ఉదయ్ భాస్కర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారు జిల్లా కలెక్టర్

లోకల్ గైడ్(21అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం వారి స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా ఉంటాయి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విధి నిర్వహణలో దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్రతో కలిసి కలెక్టర్ పుష్పగుచ్ఛాలు సమర్పించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారు చూపిన ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అమరులయ్యారని గుర్తుచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించే సంస్మరణ కార్యక్రమాలు సమాజంలో దేశభక్తి, సేవాభావం, విధి పట్ల నిబద్ధతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, డీఎస్పీలు ఎస్. మధుసూదన్, పి. విట్టల్ రెడ్డి, ఎస్. శ్రీనివాసరావు, గట్టుమల్లు, ఉదయ్ భాస్కర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బౌద్ధ ధర్మంతోనే ప్రపంచ శాంతి

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య

స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(లోకల్ గైడ్ న్యూస్) : మానవీయ విలువలు కలిగిన బౌద్ధ ధర్మం పాటించడం వల్లనే ప్రపంచ శాంతి నెలకొంటుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య అన్నారు. అశోక విజయ దశమి పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లోని బౌద్ధ ఆరామం వద్ద జరిగిన అశోక విజయ దశమి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో అమితమైన కోరికల ద్వారా మనుషులకు దుఃఖం సంభవిస్తుందని దుఃఖ నివారణకు అమితమైన కోరికలు తగ్గించుకోవడంతో పాటు మానవీయ విలువలతో, కరుణతో సాటి మనుషులను సమానత్వంగా చూసిన నాడే మానవ సమాజం మనుగడ సాధిస్తుందని మూడు వేల ఏండ్ల క్రితమే గౌతమ బుద్ధుడు బోధించాడని, బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న చాలా దేశాలు శాంతియుత జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. బౌద్ధం పుట్టిన భారత ఉపఖండంలో బౌద్ధ ధర్మాన్ని, వాస్తవాలను నాశనం చేసి మనుధర్మ పాలన కొనసాగుతుందని అందువల్లనే సకల అసమానతలతో, కులాల కుళ్లుతో, మత ఘర్షణలతో భారత సమాజం నష్ట పోతుందని అన్నారు. మానవీయ విలువలకు ప్రతి రూపమైన బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించి పాటించిన నాడు దేశంలో సమసమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

సత్యాన్ని దాచి దసరా పండుగ

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్

కళింగ యుద్ధంలో విజయం సాధించిన అశోకుడు ఆ యుద్ధ సమయంలో పారిన నెత్తురు, తెగిన నరఖాంటాలను చూసి చలించి పోయి తీవ్ర ఆవేదనతో ఉన్న తనను తన సహచరి బౌద్ధ భిక్షువు వద్దకు తీసుకెళ్లిందని, ఆ బౌద్ధ భిక్షువు చేసిన బౌద్ధ ధర్మ బోధన, ఆహింస, కరుణ ద్వారానే శాంతిని నెలకొల్పవచ్చని, బౌద్ధ ధర్మాన్ని పాటించడం ద్వారానే స్వేచ్ఛ, సమానత్వం నెలకొంటుందని జ్ఞానోదయం చెందిన అశోకుడు దశమి నాడు తన ఆయుధాన్ని వదలి ఆరోజు నిజమైన విజయంగా ప్రకటించుకున్నాడని ఆనాటి నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో దశమి నాడు విజయ దశమి జరుపుకోవడం భారత ఉపఖండంలో కొనసాగుతుందని సాయిని నరేందర్ అన్నారు. విలువలకు, శాంతికి, కరుణకు ప్రతిరూపమైన విజయ దశమి పండుగను ప్రజల నుండి దూరం చేయడానికే భారత దేశానికి వలస వచ్చిన ఆర్య బాపండ్లు అదే దశమి రోజు దసరా పండుగను తీసుకొచ్చి ప్రజల చేత తప్పుడు పండుగను చేయిస్తున్నారని అన్నారు. యుద్ధం ద్వారా శాంతి రాదని, యుద్ధం ద్వారా విజయం సిద్ధించదని, శాంతి ద్వారా, ప్రేమ, ఆప్యాయతల ద్వారా, స్నేహం, సమానత్వం, సౌభ్రాతృత్వం ద్వారానే శాంతిని నెలకొల్పాగలగుతామని అశోకుడు బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన రోజు నిజమైన విజయ దశమని, అదే దశమి రోజున అక్టోబర్ 14, 1956 నాడు నాగపూర్ లోని దీక్ష భూమిలో ఆరు లక్షల మందితో అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని అన్నారు. ఆ బౌద్ధ ధర్మంలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని మన రాజ్యాంగంలో కూడా పొందుపరచారని అన్నారు. కానీ గత 3 వేల ఏండ్ల క్రితం భారత దేశంలో చొరబడిన ఆర్య బాపండ్లు పుక్కిటి పురాణాలు, కట్టు కథల పండుగలను మన ముందుకు తెచ్చి మన పూర్వీకులను చంపిన రోజునే మన చేత పండుగలను చేపిస్తున్నారు. అసలైన చరిత్ర కనుమరుగు చేయడానికే ఇలాంటి పండుగలను మన ముందుకు తెచ్చారనే సత్యాన్ని మనం తెలుసుకోవాలనేదే నా భావనని అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడిని చంపిన రోజు, రావణాసురుడిని వధించే రామాయణం, మహాభారతంలోని పాండవులు, జమ్మి చెట్టు, ఆయుధాలు ఇవన్నీ ఒక దానికి ఒకటి సంబంధం లేని వివిధ కాలాలకు చెందిన పుక్కిటి పురాణాలని అన్నారు. ఆయుధ పూజ చేసి ఆయుధంతో సాటి మనుషులను సంహరిద్దామా శాంతి పూజ చేసి మనుషులను ప్రేమిద్దామా ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. అశోకుడిని, బౌద్ధ ధర్మాన్ని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లి సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు జన్ను పద్మ, మాదిగ జాంబవ జాగృతి సంగం నాయకులు బొల్లెసాంబయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, ఉపాధ్యక్షులు ఎర్ర శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, డి ఎస్ పి నాయకులు మేకల సుమన్, సురేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బూజు గుండ్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంత్రి చాణిక్య, వివిధ సంఘాల నాయకులు బీరం రాము, దేవరాజుగట్టు శ్రీనివాస్, భరత్, మాయవతి, ప్రసాద్, ప్రకాష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఆయుధ పూజ నిర్వహించిన వరంగల్ సిపి.ఎన్.శ్వేత.

ఆయుధ భాండాగారం, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు.

ప్రజలకు, పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్.





హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్(లోకల్ గైడ్ న్యూస్) : విజయదశమి పర్వదిన వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాల నడుమ, భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఆయుధ భాండాగార మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్, పోలీసు అధికారులు వేద పండితులతో సాంప్రదాయబద్ధంగా దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక ఆయుధ పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా ఉన్న విజయదశమి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం సాయుద పోలీస్ విభాగంలో పనిచేస్తున్న పోలీసు వాహనాల విభాగంలో సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలు ఘనంగా విజయదశమి ఉత్సవాలను జరుపుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి పోలీస్ శాఖ అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. పోలీసు శాఖలో ఆయుధాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని విజయదశమి రోజున ఆయుధాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలుపుతూ, ప్రజలందరికీ విజయదశమి సందర్భంగా విజయం చేకూరాలని ఆకర్షించారు. , అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి,అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ, (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డిసిపి (క్రైమ్స్) బాలస్వామి, ఆర్మ్ రిజర్వు అడిషనల్ డిసీపీలు సురేష్, శ్రీనివాస్, ఆర్మ్ రిజర్వు, ఏసీపీలు అంతయ్య, సురేంద్ర ఏసీపీలు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు లు, స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, మోటార్ ట్రాన్స్పోర్ట్ టీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో జర్మనీ ఉచిత జర్మన్ భాషా శిక్షణకు ఓరియంటేషన్ కార్యక్రమం... జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

ఖమ్మం, అక్టోబర్ – 21: లోకల్ గైడ్: ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలకు అవసరమైన ఉచిత జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలపై ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరై, శిక్షణ వివరాలు, అర్హతలు, దరఖాస్తు విధానం, ఉపాధి అవకాశాల గురించి తెలుసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి అన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 23 న (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు టిటిడీసీ కవిరాజ్ నగర్, జలాంజనేయస్వామి స్వామి దేవాలయం పక్కన, వైరా రోడ్, ఖమ్మం నందు హాజరుకావాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నెం. 6305157085 లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గీతంలో సినీవారం 2026 ప్రారంభం

-విద్యార్థుల సృజనాత్మకత, సినిమా నిర్మాణ నైపుణ్యాల అభివృద్ధికి వేదిక

పఠాన్ చేరు, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సినీవారం 2026 రెండు రోజుల కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మీసేవ సహకారంతో గీతం విద్యార్థి విభాగం జి-స్టూడియో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మకత, సినిమా నిర్మాణ నైపుణ్యాలను పెంపొందించేలా కార్యశాలలు, సినిమా ప్రదర్శనలు, ఫోటోగ్రఫీ ప్రదర్శనలు, గేమ్స్, ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సినీ పరిశ్రమ నిపుణులు, ఔత్సాహిక చిత్ర నిర్మాతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సినిమాకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ఫ్యూజిఫిల్మ్ఎక్స్ ఇండియా సౌహార్ద్ర రాయబారి బాబ్జీ చౌదరి ఫోటోగ్రఫీ ప్రదర్శనను సందర్శించి విద్యార్థుల ఎంట్రీలను పరిశీలించారు. డైరెక్టర్ నిఖిల్ నాదెళ్ల కార్యశాలను నిర్వహించారు. స్టార్ స్విచ్, బ్రెయిన్ ఇన్ ఎ కప్, ఫిస్ట్ అండ్ ఫింగర్స్, కప్ ఇట్, పోలరాయిడ్ ఫోటో బూత్ వంటి గేమ్ స్టాల్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. రెండో రోజు గురువారం స్టోరీబోర్డింగ్ పోటీతో పాటు డాక్యుమెంటరీ ఫోటోగ్రాఫర్ కిషోర్ కృష్ణమూర్తి నిర్వహించే 'మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని డాక్యుమెంట్ చేయడం' కార్యక్రమం, సంగీత స్వరకర్త తమన్తో ముఖాముఖి నిర్వహించనున్నారు. షార్ట్ ఫిల్మ్ పోటీకి చిత్ర నిర్మాత కృష్ణ చైతన్య అతిథిగా హాజరుకానున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ పరిశ్రమ నిపుణులతో సంభాషించి తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. సినీవారం 2026 ద్వారా గీతం హైదరాబాద్ విద్యార్థులకు సినిమా రంగాన్ని అన్వేషించేందుకు, సృజనాత్మకతతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు వేదికను అందిస్తోంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ముదిరాజ్ కుటుంబ సభ్యులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలి: జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు

మెదక్, అక్టోబర్ 21(లోకల్ గైడ్) : ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు తెలిపారు. జయంతి వేడుకల్లో ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పుట్టి రాజు మాట్లాడుతూ.. పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం (అక్టోబర్ 22) ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు, మహిళలు, యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ అనుబంధ సంస్థల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.పండుగ సాయన్న జీవిత చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఐకమత్యంతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ముదిరాజ్ బంధువులందరూ ఒకే వేదికపైకి వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. సమాజ ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ ఈ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పుట్టి రాజు కోరారు.ఈ సమావేశంలో మెదక్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నిమ్మల నాగులు, ఆది సురేందర్ ముదిరాజ్, చింతల నరసింహులు ముదిరాజ్, చింతల రమేష్ ముదిరాజ్, బండ రామ్మోహన్, బండ చంద్రశేఖర్, పరమేష్ ముదిరాజ్, పొట్లచెరువు నాగరాజు, మేకల సందీప్‌తో పాటు ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు, మెదక్ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బూర్గుల సుమన మొదటి వర్ధంతి వేడుకలు

సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు

(లోకల్ గైడ్ షాద్ నగర్) : ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో బూర్గుల సుమన మొదటి వర్ధంతి వేడుకలను స్థానిక సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు సుమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... బూర్గుల సుమన గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. నిరుపేదలకు, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందించారని, ఆమె సేవలు మరవరానివని తెలిపారు. ప్రజల గుండెల్లో సుమన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి బూర్గుల విజయ్ బాబు వార్డు సభ్యులు సంతోష్ కుమార్ గౌడ్ పవన్ కుమార్ హరిశ్వర్ మాజీ సర్పంచ్ పరశురాం, గ్రామ ప్రజలు చంద్రయ్య పెంటయ్య తిరుపతయ్య అలిన్ రాజు గౌడ్ వినోద్ కుమార్ కటిక రమేష్ యోగేందర్ చాకలి బాలయ్య నాగేష్ పాండరయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా విజయదశమి వేడుకలు

-రవి యాదవ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ప్రజలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దసరా వేడుకలు ఆత్మీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మిత్రులు మరబోయిన రవి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి రవి యాదవ్ అలాయ్ బలాయ్ నిర్వహించి పండుగ సంతోషాలను పరస్పరం పంచుకున్నారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి నెలకొని పండుగ వాతావరణం కనిపించింది. పలువురు నాయకులు, కార్యకర్తలు రవి యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మిత్రులు తనపై చూపిస్తున్న ఆప్యాయత, అభిమానాలు, ఆశీస్సులు, స్నేహం, సహకారం ఎల్లప్పుడూ తనకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. తనను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మిత్రులందరికీ మరబోయిన రవి యాదవ్ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అండ..

పేద మహిళకు రూ.5 లక్షల ఎల్ఓసీ!

తీవ్ర అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న భూక్యా లక్ష్మికి ఆర్థిక భరోసా.. ప్రమాదంలో

గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నా సేవలో వెనక్కి తగ్గని సర్పంచ్ భర్త సంతోష్

కారేపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు పాటిమీదగుంపు సర్పంచ్ జి. సుజాత భర్త సంతోష్. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాటిమీదగుంపు గ్రామానికి చెందిన భూక్యా లక్ష్మి ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న సంతోష్, ఆమెకు వైద్య ఖర్చుల కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరుకు కృషి చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, పేద మహిళకు సాయం అందించాలనే సంకల్పంతో ముందడుగు వేశారు. ఈ విషయాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి రూ.5 లక్షల ఎల్ఓసీపై సంతకం చేసి పంపించారు. దీంతో వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి ఊరట లభించింది. ప్రమాదంలో గాయపడినా.. పేదల కష్టాలకు చలించి సాయం అందించేందుకు ముందుకొచ్చిన సంతోష్ సేవాభావాన్ని, తక్షణమే స్పందించి వైద్య సాయం అందేలా సహకరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

విజయదశమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

-మదీనగూడలోని పలు ఆలయాలలో కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతమ్ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మదీనగూడ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదీనగూడలోని ఆంజనేయస్వామి ఆలయంతో పాటు ఆర్టీసీ కాలనీలోని అభయ ఆంజనేయస్వామి టెంపుల్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవారిని దర్శించుకున్న మిరియాల ప్రీతమ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సమృద్ధిగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రతి కుటుంబంలో శాంతి, సిరిసంపదలు, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల జీవితాలలో కొత్త ఆశలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అభయ ఆంజనేయస్వామి టెంపుల్ కమిటీ సభ్యులు మిరియాల ప్రీతమ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మదీనగూడ కాంగ్రెస్ నాయకుడు సాయి యాదవ్, కిట్టు, త్రిలోచన్‌తో పాటు ఆయా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సురేఖ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మార్వతి యువ మంచ్ మార్వాడి ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ మార్వాడి సోదరీమణులతో కలిసి దాండియా ఆడి అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్లు మాదంశెట్టి సత్యనారాయణ,చిలువేరి జ్యోతి,పెంట రజిత,పూదరి సునీత,మార్వాడి సభ్యులు జుగల్ కిషోర్ వాయస్,గోపాల్ వాయస్,భరత్ లడ్డా తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

-ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-టీపీసీసీ ఉపాధ్యక్షులు..గాలి అనిల్ కుమార్

పఠాన్ చేరు, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని గాలి అనిల్ కుమార్ కోరుకున్నారు. కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో, ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, అన్యాయంపై న్యాయం, చీకటిపై వెలుగు విజయం సాధిస్తుందనే గొప్ప సందేశాన్ని విజయదశమి అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు నిండాలని, శేరిలింగంపల్లి, పఠాన్ చేరు నియోజకవర్గాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గాలి అనిల్ కుమార్ ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి, పఠాన్ చేరు నియోజకవర్గాల ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

బ్లూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో విజయదశమి ఆత్మీయ సమ్మేళనం!

కారేపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): విజయదశమి పండుగను పురస్కరించుకుని బ్లూ ఇండియా పార్టీ వ్యవస్థాపకుడు, జాతీయ ఉపాధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ లింగన్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా, సామ్య తండాలకు చెందిన వాంకుడోత్ నరేష్, మహేష్ కుటుంబ సభ్యులను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పండుగ సంతోషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, హరి కుమార్, రవికుమార్, నరేష్, బాలు, శేఖర్, బోడా శివ తదితరులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు, రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు

-ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి రంగనాథ స్వామి దేవాలయం సమీపంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరయ్యారు. ఆయన కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేక స్థానం గురించి తెలియజేశారు. అనంతరం రాగం హరి శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు, ప్రజలందరికీ ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ ఇలాంటి వేడుకలను ప్రజలందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని శంకరి, రాజు ముదిరాజ్ నిర్వహించగా, రమేష్, నరసింహ, రాణి, అరుణ, సునీత, రాము, ఈ. నరసింహ, యాదయ్య, మారి, పి. రాజు, ప్రవీణ్, మల్లేష్, ఈ. నాట్యనారి, మహేష్, అగ్గమయ్య, ఈ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత లకు బహుమతుల ప్రదానం...

అమ్మవారి చీరను వేలం లో 10 వేల5వంద లకు

దకించుకున్ననందునామాజీ దంపతులు

నారాయణపేట అక్టోబర్ 21:నారాయణపేట జిల్లా కేంద్రం మడి ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో దుర్గా మాత ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలో విజేతలకు బుధవారం కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ బహుమతులు అందజేశారు.అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు ధరించిన చీరను వేలం వేయగా నందు నామాజీ గాయత్రి దంపతులు 10వేల 5 వందలకు అమ్మవారి చీరనుదక్కించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండా లనీ ప్రశాంత జీవితం ప్రసాదించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ పెద్దలు యువకులు,మహిళలు పాల్గొన్నారు.

బిజెపి కి మైనార్టీల మద్దతు మరింత కూడగట్టా

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్

నారాయణపేట అక్టోబర్ 21:రాష్ట్రంలో బిజెపికి మైనార్టీల మద్దతు మరింత కూడగట్టాలని బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పండు రెడ్డి మైనార్టీ నాయ కులకు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి మహమ్మ ద్ జావిద్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జమీర్ పాషా సన్మానించారు. ఈ సందర్భంగా రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ సంక్షేమ పథ కాల వల్ల మైనార్టీలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయనిఅన్నారు.దాంతో దినదినానికి మైనా ర్టీలు బిజెపి కి దగ్గర అవు తున్నారని అన్నారు.దాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలో మరింత పట్టు సాధించాలనిసూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనా ర్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, మాజీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ నబీ పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

112 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'

నారాయణపేట అక్టోబర్ 21 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా బుధవారం నాటికి 112 రోజులకు చేరింది.ప్రత్యూష జన్మదినం సందర్భంగా లయన్ మల్లికార్జున్ అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలపై ఖాతాదా రులకు అవగాహన

నారాయణపేట అక్టోబర్ 21: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలో బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మన్ స్కీమ్‌లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకిం గ్ సేవలు, ఖాతాదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం సురేష్, ఎస్‌బీఐ దామరగిద్ద బ్రాంచ్ మేనేజర్,నోవా, బాపన్‌పల్లి గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, లింగా రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మొగుళప్ప, బాపన్‌పల్లి గ్రామానికి చెందిన పీఏ సీఎస్ వైస్ చైర్మన్ బొడ్డు నర్సింహులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ఖాతాల నిర్వ హణ, డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ చెల్లింపులు, నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసా ల పట్ల అప్రమత్తత, ఖాతా దారుల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాల ని వివరించారు.అలాగే బ్యాంకింగ్ సేవలకు సంబంధించి సమస్యలు ఎదురైనప్పుడు ముందుగా సంబంధిత బ్యాంకులో ఫిర్యాదు చేయాలని, పరిష్కారం లభించని సంద ర్భాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ వ్యవస్థ ద్వారా ఫిర్యాదు చేసే విధా నాన్ని ప్రజలకు వివరిం చారు. ఆర్‌బీఐ అధికారిక ఫిర్యాదుల పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, టోల్‌ఫ్రీ నంబర్ 14448 ద్వారా కూడా సంబంధిత సమాచారం పొందవచ్చని అవగాహన కల్పించారు.రైతులు, గ్రామీణ ప్రజలు బ్యాంకింగ్ సేవలపై సరైన అవగాహన పెంపొందించు కుని, తమ ఆర్థిక లావాదే వీలను సురక్షితంగా నిర్వ హించుకోవాలని ఈ సంద ర్భంగా సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిం చడానికి, ప్రజలకు బ్యాంకిం గ్ సేవలపై నమ్మకాన్ని కల్పించడానికి దోహద పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. మారబోయిన అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులందరూ సుఖశాంతులతో, ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, అన్యాయంపై న్యాయం, చీకటిపై వెలుగు విజయం సాధిస్తుందనే గొప్ప సందేశాన్ని విజయదశమి అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా ప్రతి కుటుంబంలో సంతోషం, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు నిండాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు

-అందజేసిన యూత్ నాయకుడు.. మిరియాల ప్రీతమ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలను అందజేసి వారితో కలిసి పండుగ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. పండుగలు, సెలవు రోజులలోను ప్రజల కోసం తమ విధులను నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి దసరా సందర్భంగా కానుకలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో విజయాలు, శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికులు తమ విధుల్లో భాగంగా అందిస్తున్న సేవలను ప్రజలు గౌరవించాలని, వారికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ దసరా కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేవీఆర్ డైరీ ఫామ్ ప్రారంభోత్సవం.

లోకల్ గైడ్ అక్టోబర్ 21 : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా కేవీఆర్ డైరీ ఫామ్ ప్రారంభోత్సవం.మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 7వ వార్డు రాజాలిపేట శివారులో ఏర్పాటు చేసిన కేవీఆర్ డైరీ ఫామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని కేవీఆర్ డైరీ ఫామ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నిర్వాహకుడు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో నూతన సంస్థల ఏర్పాటు స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, పట్టణ ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. కేవీఆర్ డైరీ ఫామ్ మరింత అభివృద్ధి సాధించి, ప్రజల ఆదరణ పొందాలని కోరుకున్నారు, అదేవిధంగా పాలలో క్వాలిటీని మెయింటైన్ చేయాలని ఇలాంటి కల్తీ లేకుండా సహజసిద్ధమైన పాల ను ప్రజలకు అందించాలని కోరారుఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నీరుటి హైమా లక్ష్మీనారాయణ,మాజీ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, మాజీ జెడ్పిటిసి జెమినిటి వెంకటేశ్వర్లు, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, 30వ వార్డు కౌన్సిలర్, గాడిపెళ్లి లావణ్య చరణ్ గౌడ్,జిల్లా నాయకులు ఎర్ర రమేష్, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట సుభాష్, గోనే శ్యాం కుమార్,, 26వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి,బాలు నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్దన్కె.వి.ఆర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

-దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

-బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు.. మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దసరా పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లిలోని ఆరంభ్ టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరిపై దుర్గామాత అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను చాటుతున్నాయని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆరంభ్ టౌన్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయమే విజయదశమి ఉత్సవాలు....

మంత్రి వివేకానంద..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : చెడుపై మంచి విజయమే సాధించినందుకు నిదర్శనంగా ప్రజలు విజయదశమి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఎంతో ఆనందభరితంగా జరుపుకుంటారని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ అన్నారు.బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి తిలక్ స్టేడియంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించినవిజయదశమి వేడుకలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.స్టేడియంలోదసరా ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన రవణాసుర వదకార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వంలో యువకులకు జపాన్ లో ఉపాధి కోసం వెళ్లే యువతీ యువకులకు జర్మన్,జపాన్ భాషలో నైపుణ్యం కోసం మందమర్రిలో శిక్షణ తరగతులు ప్రారంభమాయ్యని,అదేవిధంగాబెల్లంపల్లిలో కూడా యువతీ యువకులకు కూడా తమ వంతు సహాయంగా నైపుణ్య శిక్షణ తరగతులు ఇస్తామని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతు చెడుపై మంచి గెలిచినందుకు గాను దసరా ఉత్సవాన్ని బెల్లంపల్లిలో సంతోషంగా జరుపుకుంటున్న నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రావణాసుర వదలో భాగంగా బాణాసంచా కాల్చారు.కాగా స్టేజిపై మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతుండగా బాణాసంచా కాల్చడం,ఆమె మాట్లాడుతుండగా ఉద్దేశపూర్వకంగానే ఉత్సవ కమిటీ సభ్యుడు కోడి రమేష్ మద్యంతరంగా మాట్లాడుతు వ్యవహరించారని చైర్మన్ బాహాటంగా వ్యాఖ్యానించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వాతి,వైస్ చైర్మన్ సత్యనారాయణ కౌన్సిలర్ లు చింతల వసంత,జంగం కల్పన,వంశీకృష్ణ,దీకొండ పద్మావతి,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు,సుమారు 20వేల మంది నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాసరావు,సిహెచ్ హనోక్,ఎస్ఐలు రామకృష్ణ,ప్రశాంత్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎస్పి వినీత్

నారాయణపేట అక్టోబర్ 21 : విధి నిర్వహణలో, దేశ అంతర్గత భద్రతతో పాటు ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీ రుల త్యాగాలు చిరస్మర ణీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సంద ర్భంగా బుధవారం నారా యణపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అమరవీ రుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్యతో పాటు పోలీసు అధికారులు, అమ రుల కుటుంబ సభ్యులు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రత ల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ ప్రాణాలర్పిం చిన పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలు స్తాయని తెలిపారు. ప్రజల రక్షణ, దేశ అంతర్గత భద్ర త, ప్రభుత్వ ఆస్తుల పరి రక్షణతో పాటు శాంతి భద్రతల నిర్వహణలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘ టనలు జరిగినా తక్షణమే స్పందించి పరిస్థితులను అదుపులోకి తీసుకురావ డంలో పోలీసులు నిరం తరం అప్రమత్తంగా ఉంటా రని పేర్కొన్నారు. ప్రపం చమంతా నిద్రిస్తున్న వేళ పోలీసులు మేల్కొని ప్రజల భద్రత కోసం నిరంతరం కాపలా కాస్తారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాల్సిన పండు గలు, ప్రత్యేక సందర్భాలను సైతం త్యజించి ప్రజల రక్ష ణ కోసం అహర్నిశలు శ్రమి స్తారని చెప్పారు. విధి నిర్వ హణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన పోలీసుల త్యాగా లను స్మరించుకోవడం, వారికి గౌరవం చూపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో దేశ సరిహద్దుల రక్షణ విధుల్లో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లు చైనా సైనికులతో పోరాడు తూ ప్రాణాలర్పించిన ఘట నను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు యోధుల త్యాగాలను గుర్తు చేసు కుంటూ, వారి సేవలను భావితరాలకు తెలియ జేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొ న్నారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొని అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరుతాయని ఎస్పీ అన్నారు. భౌతిక భద్రత కల్పించడం నుంచి సామాజిక రుగ్మతలను అరికట్టడం వరకు పోలీ సులు కార్యదీక్షతో, సేవాభా వంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల ప్రశాంత జీవనానికి తమ జీవితాల ను అంకితం చేసిన అమర వీరుల త్యాగాలకు వెలకట్ట లేమని పేర్కొన్నారు.ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఉగ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులతో జరిగిన పోరాటాల్లో 154 మంది పోలీసులు అమరు లయ్యారని తెలిపారు. నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో భాగంగా 2005లో కానిస్టేబుల్ రాజారెడ్డి వీర మరణం పొందారని గుర్తు చేశారు. ఆయన కుటుంబా నికి పోలీసు శాఖ ఎల్లప్పు డూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోలీసుల త్యాగనిరతిని నిరంతరం స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 21 నుంచి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్స వమైన అక్టోబర్ 31 వరకు పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునే లా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు, అక్కడి నుంచి తిరిగి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు పోలీ సులు భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా "జోహార్ పోలీసు అమరవీ రులకు జోహార్" అంటూ నినాదాలు చేస్తూ అమరవీ రులకు ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ఐ విజయ్ భాస్కర్, సీఐలు రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదు లు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, నరేష్, పురుషోత్తం, బాలరాజు, రాజు, రమేష్, సునీత, అశోక్ బాబు, ఆర్ఎస్ఐలు శివశంకర్, శిరీషతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వరుస చోరీ కేసులను ఛేదించిన పోలీసులు

డీఎస్పీ లింగయ్య

నారాయణపేట అక్టోబర్ 21: జిల్లాతో పాటు ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలో జరి గిన వరుస చోరీ కేసులను మరికల్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగింది అని నారాయణ పేట డీఎస్పీ నల్లపు లింగ య్య తెలిపారు. బుధవారం నారాయణపేట సబ్ డివిజ నల్ పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో కేసుల వివరాలను వెల్లడించారు.ఈ నెల 9న మరికల్ మండ లంలోని మద్వార్ రోడ్డు వద్ద పల్లెగడ్డ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు పతేరచ్చేడు గ్రామానికి చెందిన సత్యమ్మను మోసగించి సుమారు ఒకటిన్నర తులాల బంగారు నల్లపూసల తాడును అపహరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మరికల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది.ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో, మరికల్ సీఐ భగవంత్ రెడ్డి , సీసీఎస్ ఎస్ఐ విజయ్ భాస్కర్, మరికల్ ఎస్ఐ రాంలాల్ క్రైమ్ టీమ్ దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు.దర్యాప్తులో భాగంగా బుధవారం 21న ఉదయం సుమారు 6:30 గంటలకు ఆత్మకూర్ రోడ్డు సమీపంలో వాహనా ల తనిఖీలు నిర్వహిస్తుం డగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తుల ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.వారిని కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా యాపర్ల దిన్నె మండలం బూదిది పాడు గ్రామానికి చెందిన క్రిస్టప్ప, వయస్సు 30 సంవత్సరాలు, అలాగే తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలోని జమ్మిచేడు గ్రామానికి చెందిన బోయ జమ్మన్న, వయస్సు 46 సంవత్సరాలుగా గుర్తించా రు.పోలీసుల విచారణలో వీరు మరికల్‌లో జరిగిన చోరీతో పాటు ఆత్మకూర్, మక్తల్, దేవరకద్ర పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన మరో నాలుగు చోరీ కేసు ల్లోనూ ప్రమేయం ఉన్నట్లు వెల్లడైందనీ తెలిపారు.

ఐదు కేసుల్లో చోరీకి గురైన ఆస్తుల వివరాలు:

మరికల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 227/2026 ఒకటిన్నర తులాల బంగా రు నల్లపూసల తాడు, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 144/2026 అర తులం బంగారు పుస్తెల తాడు, రూ. 3 వేల నగదు, మక్తల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 429/2026 తులం బంగారు పుస్తెల కొలువుల దండ,దేవరకద్ర పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 152/2026 అర తులం బంగారు పుస్తెల కొలువుల దండ, దేవరకద్ర పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 153/2026అర తులం బంగారు పుస్తెల కొలువుల దండ ఈ ఐదు కేసులకు సంబంధించి నిందితుల నుంచి మొత్తం సుమారు 4 తులాల బంగారు ఆభర ణాలను పోలీసులు స్వాధీ నం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపా రు.ఈ వరుస చోరీ కేసు లను ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మరికల్ సీఐ భాగవంత్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ విజయ్ భాస్కర్, మరికల్ ఎస్ఐ రాంలాల్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుళ్లు తిరుపతిరెడ్డి, రవిలను డీఎస్పీ నల్లపు లింగయ్య అభినందించారు.నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, అనుమానా స్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసు లకు సమాచారం అందించా లని ఈ సందర్భంగా డీఎస్పీ సూచించారు.

మహాదేవపూర్ దసరా ఉత్సవాలు.. అప్రతిష్టపాలు!

ఆంధ్రా సంస్కృతి రికార్డింగ్ డాన్సులతో గ్రామ ప్రతిష్టకు భంగం

దసరా వేడుకల పేరుతో కాంగ్రెస్ నాయకుల దోపిడీ దందా

మంత్రి తమ్ముడి కోసమే రావణవధ రెండు గంటలు ఆలస్యం

బీఆర్ఎస్ మండల నాయకుల విలేకరుల సమావేశంలో ఘాటు విమర్శలు

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి), : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన దసరా ఉత్సవాలు తీవ్ర అప్రతిష్టపాలయ్యాయని, ఉత్సవాల పేరుతో మంత్రి అనుచరులు దోపిడీకి పాల్పడ్డారని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఉత్సవాలు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాకుండా "కాంగ్రెస్ పార్టీ ఉత్సవ కమిటీ" నిర్వహించినట్లుగా సాగాయని ఎద్దేవా చేశారు. ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల్సిన పండుగను ఆంధ్రా సంస్కృతికి చెందిన రికార్డింగ్ డాన్సులతో భ్రష్టు పట్టించారని, తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను, కళారూపాలను పక్కనపెట్టి ఇటువంటి వింత పోకడలతో భక్తుల మనోభావాలను కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. పురాతన చరిత్ర కలిగిన మహాదేవపూర్ గ్రామ ప్రతిష్టను ఈ చర్యలతో దిగజార్చారని మండిపడ్డారు.మంత్రి తమ్ముడి రాక కోసమే రావణ వధ కార్యక్రమాన్ని నిబంధనలకు విరుద్ధంగా దాదాపు రెండు గంటల పాటు ఆలస్యం చేశారని నాయకులు ఆరోపించారు. మంత్రి తమ్ముడి అండదండలతోనే గ్రామంలో పెద్ద ఎత్తున చందా వసూళ్ల దందా సాగిందని విమర్శించారు. వ్యాపారులు, చిన్న చితక దుకాణాలు, బెల్ట్ షాపుల నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు చేశారని తెలిపారు. "ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓటేసింది ఇలా దోచుకోవడానికేనా? ఈ దసరా చందా వసూళ్ల దందాలో మంత్రి తమ్ముడి వాటా ఎంతో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

కూలీల డబ్బులపైనా కన్ను..!

గ్రామంలోని నిరుపేదలకు ఉపాధి కల్పించాల్సిన అధికార పార్టీ నాయకులు, ఇసుక క్వారీ లేబర్ వంతును వాయిదా వేసి, లారీ పట్టా డబ్బులను కూడా ఉత్సవాల పేరుతో దౌర్జన్యంగా వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. గ్రామ ప్రముఖుల నుంచి చందాలు సేకరించి ఉత్సవాలు జరపాల్సింది పోయి, రెక్కాడితే గానీ డొక్కాడని కూలీల కష్టార్జితాన్ని కాజేయడం ఏ రకమైన న్యాయమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న "ప్రజా పాలన" ప్రజలకు ఆనందాన్నిచ్చే దసరా కాస్త "దుసారా" లా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఓదేటి రవీందర్ రెడ్డి, లింగాల రామయ్య, వెన్నంపల్లి మహేష్, అడప మల్లయ్య, ఆయిల్ల సమ్మయ్య, దుర్గం పొచం, దాసరి సమ్మయ్య, శ్రీపతి అర్జున్, చేకూర్తి శ్రీనివాస్, ఇస్తీయాక్, మెరుగు శేఖర్, చిలుక రమేష్, చింతకుంట్ల సతీష్, గోమాస రాజబాపు, లింగాల కోటయ్య, తోట మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

భూపాలపల్లిలో ఘనంగా మున్సిపాలిటీ దసరా

ఉత్సవాలు, రావణ వద

కలెక్టర్, ఎస్పీలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

సత్యనారాయణ రావు

అందరి సమన్వయంతో భూపాలపల్లి జిల్లా అభివృద్ధి:

ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి), : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, మనలోని చెడును దూరం చేసి మంచితో స్నేహం చేయడమే దసరా పండుగ ముఖ్య ఉద్దేశమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన రావణ వధ, దసరా ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్‌లతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీలు సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే పూలను పూజించే ఏకైక విశిష్టమైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. జమ్మి చెట్టును పూజించడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం ఇక్కడి ప్రజల ఆచారమని గుర్తుచేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సింగరేణి, జెన్‌కోతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భూపాలపల్లి జిల్లాను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ. రావణ దహనం ద్వారా చెడును అంతం చేయాలనే సందేశంతో పాటు, ప్రతి ఒక్కరిలోని అహంభావం, దురాశ, అసత్యం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే నైతిక సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని చెప్పారు. ఈ విజయదశమి జిల్లాలోని ప్రతి గ్రామం, మండలంలో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు నింపాలని కోరుకున్నారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం, పుట్టిన గడ్డను గౌరవించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని కొనియాడారు. బతుకమ్మ వేడుకలు మహిళా శక్తిని గౌరవించడంతో పాటు, సమాజంలో మహిళల అభ్యున్నతికి, వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యతనిస్తాయని వివరించారు.ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమ్మర్తి రెండెడ్డి

ప్రజా ఐక్యతకు దసరా వేడుకలు నిదర్శనం

రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : కులమతాలు, పేదధనిక తేడాలు లేకుండా ప్రజలంతా ఒకే వేదికపై కలిసి పండుగను జరుపుకోవడమే మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అసలైన నిదర్శనమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి నిర్వహించిన రావణ దహనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకలకు విశేష సంఖ్యలో హాజరైన ప్రజలను ఆయన ఆత్మీయంగా పలకరిస్తూ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధికి ఐక్యతే పునాది అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. మహాదేవపూర్‌లో ప్రజలంతా దసరా ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తనపై ఆప్యాయత, ఆత్మీయతలు చూపిన మహాదేవపూర్ మండల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దుద్దిళ్ల శ్రీను బాబు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతాం

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతాం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు.దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మంచిర్యాల ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొని భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సుమారు 200కోట్లతో అభివృద్ధి చేసి,మరో అన్నవరం క్షేత్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఇప్పటికే 70కోట్ల నిధులు మంజూరయ్యాయని,వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.ఆలయ నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా,ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది,గూడెం క్షేత్రానికి మరింత గుర్తింపు తీసుకొస్తామని పేర్కొన్నారు.గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అడగగానే నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే తన నివాసంలో కుటుంబ సమేతంగా సాంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,కొక్కిరాల చరణ్ రావు,డిసిపి భాస్కర్,ఈఓ శ్రీనివాస్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ లు అక్కల వెంకటేశ్వర్లు,రామగిరి బానేష్,సింగిల్ విండో చైర్మన్ లు నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,మంచిర్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్,గడ్డం త్రిమూర్తి,గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు,కార్పొరేటర్లు,కౌన్సిలర్ లు, సర్పంచులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,ఉప సర్పంచులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శమీ ఆరాధన

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : ప్రజలందరు క్షేమంగా ఉండాలని శ్రీ బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయం ఈఓ వేణుగోపాల్ గుప్తా ఆదేశాల మేరకు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శమీ ఆరాధన పూజలు వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దేవాలయానికి చేరుకొని పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.విజయదశమి సందర్భంగా శమి ఆరాధన పూజలో పాల్గొన్న వారికి ఎంతో పుణ్యఫలం దక్కుతుందని పలువురు భక్తులు ఆకాంక్షించారు.

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

సైబరాబాద్, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పలువురు పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, అల్లర్లు, ఉగ్రవాద ఘటనలు, నేరాల నియంత్రణ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పోలీసులు ధైర్యంగా ముందుండి ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలను సమాజం గౌరవించాలని కోరారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులర్పిస్తూ, దేశ రక్షణ, ప్రజా భద్రత కోసం వారు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువబోమని పేర్కొన్నారు.

పోలీసుల త్యాగాలు సేవలు చిరస్మరణీయం

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ంసమాజంలో శాంతి,సామరస్యం నెలకొల్పడం ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని,పోలీసుల త్యాగాలు,సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజల భద్రత కోసం పోలీసులు 24గంటల పాటు విధులు నిర్వహిస్తు,అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని,పోలీసుల త్యాగాలు,సేవలు చిరస్మరణీయమని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యతని తెలిపారు.దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం,నావికాదళం,వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా,దేశ అంతర్గత భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని

తెలిపారు.సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం,ప్రజలకు రక్షణ కల్పించడం,శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు.రాష్ట్రంలో,దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని,పోలీసు శాఖ నిరంతర కృషి,అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు.పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని,ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను,నిబంధనలను పాటించాలని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్‌పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా,మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని,ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.ఉన్నత ఆశయం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అంకితభావంతో పని చేస్తారని,ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతీ పోలీస్,సైనిక జవాను త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు.రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ,అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం,ప్రజల ధన,మాన,ప్రాణ,ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.విధులలో ఉండే సిబ్బంది అంతా పూర్తి మనస్ఫూర్తిగా అంకితభావంతో పని చేస్తు పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సురేఖ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మార్వతి యువ మంచ్ మార్వాడి ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ మార్వాడి సోదరీమణులతో కలిసి దాండియా ఆడి అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో అందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్లు మాదంశెట్టి సత్యనారాయణ,చిలువేరి జ్యోతి,పెంట రజిత,పూదరి సునీత,మార్వాడి సభ్యులు జుగల్ కిషోర్ వాయస్,గోపాల్ వాయస్,భరత్ లడ్డా తదితరులు పాల్గొన్నారు.

మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు సాదరంగా ఆహ్వానితులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను అక్టోబర్ 22వ తేదీన ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మరబోయిన తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను పుట్టినరోజు వేడుకలకు సాదరంగా ఆహ్వానించారు. అక్టోబర్ 22వ తేదీన ఉదయం 10:00 గంటల నుంచి పుట్టినరోజు వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శుభసందర్భంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. తమపై అభిమానంతో ఆప్యాయతతో శుభాకాంక్షలు అందించే ప్రతి ఒక్కరి రాక తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలకు హాజరై తమ అమూల్యమైన ఆశీస్సులు అందించాలని మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ కోరారు. కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ జీవితంలో ముఖ్యమైన ఈ ప్రత్యేక రోజును అందరి సమక్షంలో ఆనందంగా జరుపుకోవడం మరింత సంతోషాన్ని కలిగిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. పుట్టినరోజు వేడుకలకు విచ్చేసే ప్రతి ఒక్కరికీ ఆత్మీయ స్వాగతం పలుకుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ ను అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ముందుగానే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అందరి ఆశీస్సులతో అనిల్ కుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తున్నారు.

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కార్యదర్శి ఈ. నరేష్ కుమార్...

వైరా: లోకల్ గైడ్: వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి శ్రీ ఈ. నరేష్ కుమార్ ఈరోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు గారు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు తో కలిసి వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ని, సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఈ. నరేష్ కుమార్ ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారి, సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని శాలువాలతో సత్కరించి గౌరవం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ వెంకటేష్ రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

రామగిరి రామాలయంలో ఘనంగా దసరా వేడుకలు.

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జమ్మి పూజ అనంతరం ఆలయ ప్రాంగణంలో దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి. విజయదశమి పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దసరా పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.జమ్మి పూజకు హిందూ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఈ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ల విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మర్రిగూడలో ఘనంగా దసరా పండుగ వేడుకలు...

నల్లగొండ పట్టణ పరిధిలోని 13 డివిజన్ మర్రిగూడ గ్రామంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

"కోట్ల మణిపూసలు"

(1)
శ్రీ గురు రాఘవేంద్రుడు
కరుణారస సాగరుడు
మంత్రాలయ వాసుడైన!
మము బ్రోచె మహేశ్వరుడు!

(2)
సత్య హరిశ్చంద్రుడు
రాజ్యాన్ని వదిలాడు
అసత్యాన్ని పలకనని!
'ఆలినే' అమ్మాడు!

(3)
అనుకూల పరిసరాలు
సరియైన పరిస్థితులు
ఉన్నప్పుడు యోచించి
తీసుకో నిర్ణయాలు!

(4)
వారది నిర్మాణ మందు
వానరులే కదా! ముందు
ఉడుత పొందె నాశీస్సులు
నిస్వార్థపు సాయ మందు!

(5)
జూదములో ధర్మజుడు
'ఆలినే' ఓడినాడు!
ఎవరికైన వ్యసనాలు
కష్టమునే తెచ్చు చూడు!

(6)
కృష్ణ దేల యెదిగి నాడు
పాలు, పెరుగు గ్రోలినాడు
చిన్న నాటె రాక్షసులను!
అవలీలగ చంపినాడు!

(7)
బడి పంతులు బ్రతుక నేర్పు
సుగుణ మైన దతని ఓర్పు
శిష్య బృంద మంతటికిని!
శిరోధార్య మతని తీర్పు!

(8)
అజ్ఞాత వాస మందు
సైరంధ్రిని కోరి పొందు
కీచకుడు అంతమాయె!
మితిమీరిన కామ మందు!

దయానందం కోట్ల
షాద్ నగర్
99484 33922

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండెళ్లి

అమ్మా వెళ్లిరావమ్మా...

అంబరమంటిన దుర్గా మాత నిమజ్జన సంబరం

పటిష్ట బందోబస్తు

వీడ్కోలు పలికిన భక్తజన సందోహం

నారాయణపేట అక్టోబర్ 21: నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం దుర్గా మాత నిమజ్జన వేడుకలు అంబరాన్ని అంటాయి. పది రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వడంతో భక్తులు తరించిపోయారు. ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి సేవించారు.శరన్నవ రాత్రులు ముగియడంతో పట్టణంలో ప్రతిష్టించిన దాదాపు 35 అమ్మవారి విగ్రహాలతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ శోభాయాత్రలో భజనలు,దప్పులు,వాయిద్యాలు,దాండియా నృత్యాలతో మహిళలు యాత్రను దద్దరింప చేశారు.ఉత్సవాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి, కౌన్సిలర్లు, వి ఎచ్ పి,భజరంగ్ దళ్,ఆర్ ఎస్ ఎస్ నాయకులు అమ్మవా ర్లకు పూజలు నిర్వహించి ముందుకు సాగనిచ్చా రు.దుర్గా మాత విగ్రహాలను కొండారెడ్డి చెరువులో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఉత్సవాల సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

బ్రాహ్మణులు సంఘటితం కావాలి

రాష్ట్ర నాయకులు వారాణసి రాంప్రసాద్

నారాయణపేట అక్టోబర్ 21 : బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ రాష్ట్ర నేత , ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ వారాణసి రాంప్రసాద్, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూర్ భీంసేన్ రావ్ పిలుపునిచ్చారు.బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రములోని ఉత్తరాది మఠ, పరిమళాపురం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠా లలో బ్రాహ్మణ ఆత్మీయుల సమ్మేళనాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు.ఈనెల 25న జడ్చర్ల లోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో జరిగే ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావా నికి జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మ ణులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ ఐక్యత ను చాటాలన్నారు. బ్రాహ్మణుల సమస్యల సాధన కోసం సంఘటి తంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైం దన్నారు.బ్రాహ్మణులంతా శంఖారావానికి తరలివచ్చి తమ ఐక్యతను చాటా ల్నారు .ఈ కార్యక్రమంలో ఉత్తరాది మఠం మేనేజర్ హరీష్ ఆచార్య, రాఘవేంద్ర స్వామి మఠం అర్చకులు కొల్పూర్ నరసింహ చారి, లక్ష్మీశోభాన భజన మండలి అధ్యక్ష ,కార్యదర్శిలైన యాద్గీర్ మంగళ విజ యాచారి , భళ్కారి విద్య ,బ్రాహ్మణ సంఘం నేతలు గోపీనాథ్ రావు , రఘునాథరావు రవీంద్ర చారి , కొప్రేశా చారి , అనంతరావు, శేషగిరిరావు, మూర్తి ,నారాయణరావు, అనిల్ దేశాయ్ ,దీపక్, అనిరుద్ధాచారి ,నరహరి, రాఘవేంద్ర తదితరులు న్నారు.

స్వామీజీ చేతీల మీదుగా కరపత్రాలు ఆవిష్కరణ

నారాయణపేట ఉత్తరాదిమఠంలో ఉడిపి స్వామీజీ గోవింద తీర్థులు ఈనెల 25న జడ్చర్లలో జరిగే బ్రాహ్మణ శంఖారావం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విష్ణు సహస్ర నామ పారా యణం ప్రతి ఇంట్లో కొన సాగి ఆధ్యాత్మిక దైవచిం తన పెంపొందాలన్నారు .ధర్మాన్ని అనుసరిస్తూ బ్రాహ్మణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : దేశ అంతర్గత రక్షణలో ప్రజా భద్రత కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు మరువలేనివి అని మందమర్రి సిఐ రమేష్ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు మందమర్రి సర్కిల్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మందమర్రి సీఐ ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సెరిమోనియల్ గార్డ్ ద్వారా శాస్త్రోక్తంగా తోళ్ శస్త్ర సమర్పించి అమరవీరులకు సైనిక వందనం నిర్వహించారు.అనంతరం సిఐ మాట్లాడుతు ప్రజల ప్రాణ,ధన,మాన,ఆస్తి,రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు.వారి త్యాగనిరతి ప్రతి ఒక పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ నరేష్,కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు,దేవాపూర్ ఎస్ఐ గంగారాం,రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ పల్లకి సేవలో పూజారి పాండు.

తాండూర్ ప్రజలను చల్లగా చూడాలని పూజారి పాండు ప్రార్థన

అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకుడు సత్యమూర్తి

లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం అమ్మవారి పల్లకి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు పూజారి పాండు పల్లకి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...రేణుక ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షాలు తాండూర్ ప్రజలపై, ముఖ్యంగా వాల్మీకి నగర్ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యమూర్తి వార్డు కౌన్సిలర్ అంతరం కిరణ్ హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పల్లకి సేవలో అధ్యక్షుడు దరిమిటి రవి పూజారి పాండు మహిళా మండలి సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ నేపథ్యంలో తాండూర్ పట్టణంలోని పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు,భజన మండలి సభ్యులు, కాలనీవాసులు,భక్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. వ్యక్తి అక్కడికక్కడే మృతి

పెద్దంపేట గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

అతివేగం, అజాగ్రత్తే కారణమన్న పోలీసులు

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : మహాదేవపూర్ మండల పరిధిలోని పెద్దంపేట గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం సాయంత్రం సుమారు 6:00 గంటల సమయంలో మృతుడు తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వెళ్తుండగా, వాహనంపై నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పైనుంచి కిందపడిపోవడంతో మృతుడి తలకు, భుజానికి తీవ్ర గాయాలయ్యాయి. రక్తం ఎక్కువగా ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో అతడు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచాడు. మృతుడి భార్య వాసం శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మహాదేవపూర్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించిన వేగంతో వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అజాగ్రత్త వేగం ప్రాణాలకే ముప్పుగా మారుతుందని, ప్రయాణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

జిల్లా ఎస్పీ నితికా పంత్...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడు స్ఫూర్తిదాయకమని,వారి సేవలు చిరస్మరణీయమని పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్క్వార్టర్స్లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలలో పాల్గొని పోలీస్ గౌరవ వందనం,అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయుధ పోలీసులు శోక్ శ్రస్తె నిర్వహించి,మరణించిన పోలీసు అమరవీరులకు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు 2నిమిషాలు మౌనం పాటించారు.కాగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన154మంది పోలీస్ అమరవీరుల పేర్లను డీఎస్పీ అశోక్ చదివి వినిపించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతు పోలీసు విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని,ప్రజల పట్ల బాధ్యత,దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు. 1959అక్టోబర్ 21న లడఖ్లోని హాట్స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశ రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని,వారి సేవలను ఈ సమాజం ఎప్పటికీ మరువదని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలోని కాగజ్నగర్,ఆసిఫాబాద్ ప్రాంతాల్లో 1985 సంవత్సరం నుండి ఇప్పటివరకు14మంది పోలీసులు సమాజం కోసం,శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు.అమరవీరుల సేవలను మరోసారి స్మరించుకోవడంతో పాటు,వారి త్యాగాలను ఎల్లప్పుడు గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పోలీసు సిబ్బంది పండుగలు,సెలవులకు అతీతంగా విధులు నిర్వహిస్తు కుటుంబాలకు దూరంగా ఉంటు ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారని తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తు పోలీస్ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులు,సిబ్బందికి ఎస్పీ సూచించారు.అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు.అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

22నుండి సంస్మరణ దినోత్సవ పోటీలు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 22నుండి జిల్లాలో ఫొటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్, వీడియోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.విద్యార్థులకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యువత,విద్యార్థులు,ఫొటోగ్రఫీ,వీడియో రంగంపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దిన్,పలువురు సిఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూలి కోసం వలసొస్తే.. కర్రల దెబ్బలా

మాణిక్యారంలో 19 ఏళ్ల వలస కూలిపై దాడి..

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్!

సింగరేణి (కారేపల్లి), అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): పొట్టకూటి కోసం సుదూర ప్రాంతం నుంచి వలస వచ్చి కూలి పని చేసుకుంటున్న 19 ఏళ్ల యువకుడిపై దాడి జరిగిన ఘటన సింగరేణి మండలంలో కలకలం రేపింది. మాణిక్యారం గ్రామంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో రాజు అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఉపాధి కోసం వచ్చిన పేద వలస కూలీపై దాడి చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. ఇతర రాష్ట్రం నుంచి జీవనోపాధి కోసం వచ్చిన రాజు మాణిక్యారం ప్రాంతంలో కూలి పని చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన రైతు భూక్య కోటయ్య రాజుపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో సహచర కూలీలు, స్థానికులు బాధితుడిని కారేపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి ఘటనపై ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అనంతరం రాజును ఆసుపత్రికి తరలించగా, అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. గాయాల తీవ్రత దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కారేపల్లిలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలో తీసుకెళ్లాల్సి వచ్చిందని సమాచారం.

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

వలస కూలీ రాజుపై జరిగిన దాడిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బాధితుడితో కలిసి సహచర కూలీలు, స్థానికులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినప్పటికీ కేసు నమోదు చేయకుండా, నిందితుడిని స్టేషన్కు పిలిపించకుండా గాయపడిన కూలీని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడం సరికాదని ఆయన విమర్శించారు. గతంలోనూ సంబంధిత రైతు రాజుపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీంతో రాజు అతని వద్ద పని మానేసి మరో రైతు వద్ద కూలి పనికి వెళ్లాడని నాగేశ్వరరావు తెలిపారు. ఈ నేపథ్యంలో కక్షపూరితంగా దాడి చేసినట్లు ఆరోపణలు వస్తున్నందున ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస కూలీలను రప్పించుకుని, వారి ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని తక్కువ కూలీతో అధికంగా పని చేయించుకోవడమే కాకుండా భౌతిక దాడులకు పాల్పడటం అమానుషమని ఆయన పేర్కొన్నారు. బాధితుడు రాజుకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య ఖర్చులను దాడికి పాల్పడిన వ్యక్తే భరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. భవిష్యత్తులో పేద కూలీలపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు కేశగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి తదితరులు కూడా ఖండించారు.

టేకులగూడెం లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వాజేడు లోకల్ గైడ్ న్యూస్ :- ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం సర్పంచ్ గుంపుల్ సద్దుల బతకమ్మ ఘనంగా నిర్వహించారు.గ్రామం లోని వాడవాడల బతకమ్మ పండుగను నిర్వహించారు టేకులగూడెం గూడెం కాలనీ, సర్పంచ్ గుంట్ల, పాతగూడెం, కొత్త టేకులగూడెం వివిధ వాడలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఉత్సవాలను వాజేడు మండలంలోనీ వివిధ గ్రామాల మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలంతా ఒకచోట చేరి సంబరాలు జరుపుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని మహిళలు పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడంతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

ఇచ్చిన హామీలు నెరవేర్చేదెప్పుడు

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఆ హామీల అమలులో మాత్రం ప్రజల ఆశలకు అనుగుణంగా ముందుకు సాగడం లేదని విప్లవ కార్మిక సంఘాల జెఎసి నాయకులు మణి రామ్ సింగ్,అంబాల మహేందర్,పోచమల్లు,గజ్జ దుర్గయ్య లు అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, పేదలు, వృద్ధులు, మహిళలు తమకు అందాల్సిన ప్రయోజనాల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన పింఛన్ కోసం అర్హులైన వృద్ధులు,వితంతువులు,ఇతర నిరుపేదలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న పేదలకు తోడుగా కొత్తగా అర్హత పొందిన వారికి కూడా పింఛన్లు మంజూరు చేయడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.వృద్ధాప్యంలో మందులు కొనుక్కోవడానికి,నిత్యావసరాలు సమకూర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్న పేదల సమస్యలను ప్రభుత్వం విస్మరించకూడదని అన్నారు.మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు.కుటుంబ పోషణ కోసం కష్టపడుతున్న మహిళలకు ఈ ఆర్థిక సాయం ఎప్పటి నుంచి అందిస్తారని,అర్హతలు ఏమిటని,అమలుకు గడువు ఎంత అనే అంశాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు అందించే అంశంపై కూడా ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.

కోట మైసమ్మ జాతరకు జనసంద్రం.. భక్తితో పోటెత్తిన ఉసిరికాయలపల్లి!

వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. అమ్మవారికి మొక్కులు, ప్రత్యేక పూజలు

-- భద్రతను పర్యవేక్షించిన ఏసీపీ తిరుపతిరెడ్డి



కారేపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతర భక్తజన సందోహంతో వైభవంగా సాగుతోంది. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.ఉదయం నుంచే భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. జాతర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొనగా, కోట మైసమ్మ తల్లిపై భక్తులకు ఉన్న అపారమైన విశ్వాసం జనసందోహం రూపంలో కనిపించింది.

భక్తుల రద్దీపై పోలీసుల ప్రత్యేక నిఘా

జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి జాతర ప్రాంగణాన్ని సందర్శించి పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న స్థానిక పోలీసు అధికారులతో మాట్లాడి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రద్దీని క్రమబద్ధీకరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నునావత్ సాగర్ను ఆలయ సిబ్బంది ఘనంగా శాలువాతో సత్కరించారు. జాతరలో భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ, పోలీసు శాఖ సహకారానికి గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి పాల్గొన్నారు. కోట మైసమ్మ జాతర మరో రెండు రోజులపాటు కొనసాగనుండటంతో భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉంది.

కారేపల్లి బీసీ కాలనీలో దుర్గమ్మకు భక్తిపూర్వక వీడ్కోలు!

మహా చండీ హోమంతో మార్మోగిన అమ్మవారి నామస్మరణ.. జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా నిమజ్జన వేడుకలు



కారేపల్లి, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం దుర్గామాత మండపం వద్ద మహా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. బాలికలు అమ్మవారి అవతారాల్లో ప్రదర్శించిన నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కనకదుర్గ అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులో మహిళలు, యువకులు, కాలనీవాసులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో బీసీ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు, మహా చండీ హోమం, నిమజ్జన వేడుకలు కాలనీవాసుల్లో భక్తిభావాన్ని నింపాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రి రెండ్డి

అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం..

సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్

-పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఘన నివాళులు అర్పించిన..సైబరాబాద్ సీపీ

సైబరాబాద్, అక్టోబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 2026 అక్టోబర్ 21 సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని జాతి సేవకు పునరంకితం కావాలన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు మరణం లేదని, వారి త్యాగాలు చిరస్మరణీయమన్నారు. సరిహద్దులో సైనికుడి తుపాకీ గర్జన, సమాజంలో పోలీసు ధైర్యపు అడుగు..ఇవే భారత భద్రతకు రెండు బలమైన స్తంభాలన్నారు. యూనిఫాం ధరించడం గౌరవం, ఆ గౌరవాన్ని కాపాడటం బాధ్యత, దేశం కోసం ప్రాణాలర్పించడం అత్యున్నత త్యాగమన్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 154 మంది పోలీసులు అమరులయ్యారని, వారికి జోహార్లు తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే శాఖ పోలీసు శాఖ అని, ప్రజలు సహకరించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ఫహీముద్దీన్, కె. హన్మంత్ రెడ్డి, టి. ఈశ్వర్ రావు కుటుంబ సభ్యులను సీపీ శాలువాలతో సత్కరించారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి అమరులయ్యారని, వారి జ్ఞాపకార్థమే ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ చదివి వినిపించారు. అనంతరం కమిషనరేట్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీపీతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థకు 87 యూనిట్లు, ఎన్టీఆర్ ట్రస్టుకు 73 యూనిట్ల రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితీరాజ్, క్రైమ్స్ డీసీపీ పుష్పా, శేరిలింగంపల్లి డీసీపీ చింతమనేని శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి, వుమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పురస్కరించుకొని మాదక చేవించవదని అవగాహన సదసు..

(లోకల్ గైడ్ 21కామారెడ్డి ప్రతినిధి) : పోలీస్ అమర వీరుల త్యాగాలను సేవలను కొనియాడుతూ కామారెడ్డి జిల్లా బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ ఆవరణలో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు సేవించ వద్దని మైనర్ డ్రైవింగ్ చేయవద్దని.సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్ద కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యా ల నిర్మూలన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం:8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి.ఖ.శేషరావు కానిస్టేబుల్.ప్రభాకర్ సాయిలు. మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా షి టీమ్ భౌజ. సౌజన్య మేడం గారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు పాల్గొన్నారు ధన్యవాదములు

ఆత్మీయతల పండుగ
విజయదశమి వేళ మహిళలకు చీరల పంపిణీ

బండారు గుంపు గ్రామంలో ఘనంగా దసరా వేడుకలు

ఆడపడుచులకు చీరలు అందజేసిన సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి పండుగ గ్రామంలోని ప్రతి ఇంటా సరికొత్త వెలుగులు నింపాలని సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని బండారు గుంపు గ్రామంలో మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులకు చీరలు అందజేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిర్రం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పండుగల వేళ ప్రజలంతా కలిసిమెలిసి సంబరాలు జరుపుకున్నప్పుడే నిజమైన ఆనందం లభిస్తుందన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రజల మధ్య ఐక్యమత్యం, ఆత్మీయతలు, సోదరభావం ఎల్లప్పుడూ కొనసాగాలని పిలుపునిచ్చారు. పండుగ పూట నాయకులు తమను స్వయంగా కలిసి చీరలు పంపిణీ చేయడం పట్ల గ్రామ మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు బయట ధర్మారావు, నరం నాగేశ్వరరావు, కూరం శ్రీను, జుజురి సత్యనారాయణ, ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, లోకం సాంబశివరావు, రొయ్యల సత్యనారాయణ, బిర్రం ఉదయ్ కుమార్, నాగేశ్వరరావు, సాయి, రామినేని శివరాం, వెంకటేశ్వరరావు, సురేష్, నాగరాజుతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి చేయాలి

ఎం సాయిబాబా

నారాయణపేట అక్టోబర్ 21: తొమ్మిది రోజులపాటు సమ్మెలో ఉన్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు సమ్మె విరమింప చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని , పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నారాయ ణపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏం సాయిబాబా డిమాండ్ చేశారు.బుధవారం నారా యణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జరుగుతున్న సమ్మె శిబి రానికి ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించా రు.బడుగు బలహీన వర్గా లకు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తొమ్మిది రోజులపాటు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్లు ఉండడం దారుణమ ని విమర్శించారు.180 రోజులతో కూడుకున్న మెటార్నిటీ సెలవులను అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేత నం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల రాం, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచె నారాయణ,టి ఆర్ పి జిల్లా అధ్యక్షులు కృష్ణ మడివాల్, ఎస్సీ ఉపకులాల జిల్లా అధ్యక్షులు సల్ల వెంకటేష్ మాట్లాడారు. ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుం దని తెలిపారు.నేషనల్ హెల్త్ మిషన్ లో అత్యధి కంగా మహిళలు పనిచే స్తున్నారని మరి ఇందిరమ్మ రాజ్యం అంటున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఇబ్బందులు పట్టించుకోకపోవడం ఏమి టని విమర్శించారు. ఆరోగ్యవంతమైన భారతా న్ని నిర్మిస్తున్నా హెల్త్ మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, వారి సమ్మే విరమింప చేయాల ని డిమాండ్ చేశారు.

ఐదేళ్ల విరామం తర్వాత అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

లోకల్ గైడ్(21అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి -- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి, మాజీ ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో గత 36 సంవత్సరాలుగా షబ్బీర్ అలీ ఫౌండేషన్, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలనే సదుద్దేశంతో ఈ ఉత్సవాలకు శ్రీకారం

చుట్టినట్లు పేర్కొన్నారు.కరోనా మహమ్మారి ప్రభావం, ఇతర పరిస్థితుల కారణంగా గత ఐదేళ్లుగా దసరా ఉత్సవాలను నిర్వహించలేకపోయామని తెలిపారు. ఐదేళ్ల విరామం తర్వాత తిరిగి కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, సహకారం ఈ ఉత్సవాల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

విజయదశమి పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ జరుపుకునే ఈ పండుగ ప్రజల్లో ధైర్యం, విశ్వాసం, న్యాయం, ధర్మం పట్ల నిబద్ధతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గంగా జమునా తెహజీబ్ సంప్రదాయానికి అనుగుణంగా అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను జరుపుకోవడం మన సమాజ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాం

ఈ విజయదశమి సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కామారెడ్డి పట్టణ ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నిండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక, సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తూ మన సంస్కృతిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

కంది పంటపై అటవీ పంజా

అశ్వారావుపేటలో ఉద్రిక్తత!

సర్పంచ్ పొలంలో నాలుగు ఎకరాల పంట ధ్వంసం చేశారని ఆరోపణ!

ఫారెస్ట్ బేస్ క్యాంప్ ఎదుట గ్రామస్తుల బైఠాయింపు, ధర్నా!

నష్టపరిహారం చెల్లించి, న్యాయం చేయాలని డిమాండ్

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : మండల పరిధి లోని రామన్నగూడెం పరిధిలో అటవీ అధికారులు, రైతుల మధ్య వివాదం మరోసారి భగ్గుమంది. చేతికొచ్చిన నాలుగు ఎకరాల కంది పంటను అటవీ శాఖ సిబ్బంది ట్రాక్టర్లతో దున్ని ధ్వంసం చేశారంటూ

గ్రామస్తులు భగ్గుమన్నారు. దీంతో అటవీ బేస్ క్యాంప్ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

అసలేం జరిగింది

స్థానికుల కథనం ప్రకారం.. రామన్నగూడెం గ్రామ సర్పంచ్ మడకం నాగేశ్వరరావుకు చెందిన పట్టా భూమిలో నాలుగు ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. పంట ఏపుగా పెరిగి చేతికొచ్చే దశలో ఉంది. ఈ క్రమంలో బుధవారం అటవీశాఖ సిబ్బంది ఆకస్మికంగా అక్కడికి చేరుకుని, అది అటవీ భూమి అంటూ పంటను పూర్తిగా ధ్వంసం చేశారని బాధితుడు ఆరోపించారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి సాగు చేసిన పంట కళ్లముందే నేలమట్టం కావడంతో రైతు లబోదిబోమన్నారు.

బేస్ క్యాంప్ వద్ద బైఠాయింపు

విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రామన్నగూడెం టేకు ప్లాంటేషన్ సమీపంలోని అటవీశాఖ బేస్ క్యాంపును ముట్టడించారు. అధికారుల ఏకపక్ష వైఖరికి నిరసనగా అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. రైతుకు అపార నష్టం వాటిల్లిందని, పట్టా భూమి అని చెబుతున్నా వినకుండా దౌర్జన్యంగా పంటను నాశనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాధితుడికి తక్షణమే పూర్తి నష్టపరిహారం అందజేయాలని, బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమి హక్కులపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని స్పష్టతనివ్వాలని, అప్పటివరకు వెనక్కి తగ్గేది లేదని గ్రామస్తులు తేల్చిచెప్పారు. పోలీసులకు ఫిర్యాదు ఈ విషయమై రామన్నగూడెం గ్రామ సర్పంచ్ మడకం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు వందలాదిగా తరలివచ్చి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఫారెస్ట్ గారు చేసిన విధ్వంసాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఖాయం

పట్టభద్రుల అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శ్రేణులు కదలాలి

అశ్వారావుపేట సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణ, ఎంపీ రఘురామిరెడ్డి దిశానిర్దేశం

హాజరైన ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే ఏకైక లక్ష్యంగా క్షేత్రస్థాయి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారాన్ని ముమ్మరం చేసి నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడిని ప్రత్యక్షంగా కలుసుకోవాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. అశ్వారావుపేట పట్టణంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు సమష్టిగా పనిచేస్తూ పట్టభద్ర ఓటర్లను నేరుగా సంప్రదించాలని సూచించారు. విద్యావంతుల సమస్యలను వింటూ, పార్టీ విధానాలను, అభ్యర్థి ఆశయాలను వారికి స్పష్టంగా వివరించి సంపూర్ణ మద్దతు కూడగట్టాలని దిశానిర్దేశం చేశారు. ప్రణాళికాబద్ధమైన ప్రచారంతోనే విజయం: ఎంపీ రఘురామిరెడ్డి ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో సమన్వయం, క్రమశిక్షణ, క్షేత్రస్థాయి ప్రచారమే గెలుపును నిర్దేశిస్తాయన్నారు. అన్ని విభాగాల నాయకులు ఒకే తాటిపై నడుస్తూ, పట్టభద్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో ప్రచారాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల గొంతుకనవుతా: ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు, నిరుద్యోగులు, విద్యావంతుల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం పాటుపడతానని స్పష్టం చేశారు. వారి ఆకాంక్షలను మండలి వేదికగా వినిపిస్తానని, పార్టీ నాయకులంతా ఐక్యంగా కృషి చేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనుబంధ విభాగాలు క్రియాశీలకం కావాలి: డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ యువజన, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ సెల్ సహా సోషల్ మీడియా విభాగం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో చురుగ్గా కదలాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూకమామిడిలో నూతన త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మండల ఏఈ సురేష్ కు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : ములకలపల్లి మండల పరిధిలోని మూకమామిడి గ్రామ పంచాయతీలో గురువారం త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మంచినీటి సమస్య కు అంతరాయం ఏర్పడింది. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ వెంటనే మండల విద్యుత్ అధికారి ఏఈ సురేష్ కు సమస్యను తెలియపరచగా, ఆయన వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను అమర్చారు. దీంతో మంచినీటి సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ మాట్లాడుతూ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయి, ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలపగా మండల విద్యుత్ ఏఈ సురేష్ కు సమస్యను

వివరించగా,విద్యుత్ ఏఈ సురేష్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి, ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి అమర్చారని తెలిపారు. వెంటనే స్పందించి గ్రామ మంచినీటి సమస్యను తీర్చిన మండల ఏఈ సురేష్ గారికి,విద్యుత్ శాఖ సిబ్బందికి గ్రామ పంచాయతీ తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక

కారణాలు ఉంటున్నాయి.

డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..

టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యవస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

లక్షణాలు..

టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

ఈ జాగ్రత్తలను పాటించాలి..

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే తేలికపాటి వాకింగ్ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తెల్లని పదార్థాలను తినడం తగ్గించాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

భారత్‌లో ఏఐ జాబ్స్ బూమ్: 59.5% పెరిగిన నియామకాలు

భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ ఉద్యోగ నియామకాలు వైటవై ం59.5% వృద్ధిని సాధించాయి. యూఎస్, యూకే, ఫ్రాన్స్, జర్మనీలతో సహా అధ్యయనం చేసిన మార్కెట్లలోకెల్లా ఇది అత్యధికం. ప్రముఖ మెట్రో నగరాలుగా బెంగళూరు ,హైదరాబాద్ నియామకాల వేగాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, ఈ వృద్ధి క్రమంగా వాటిని దాటి విజయవాడ వంటి వర్ధమాన నగరాలకు కూడా విస్తరిస్తోంది. భారతదేశంలో ఎస్ఎంబిల నడుమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ నైపుణ్యాలలో ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో ఉన్నాయి. ఇవి ఆచరణాత్మక, అమలు-కేంద్రీకృత సామర్థ్యాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తున్నాయి. ఇండియా, ఏప్రిల్ 25, 2026: లింక్డ్‌ఇన్ యొక్క నూతన ఏఐ లేబర్ మార్కెట్ రిపోర్ట్ 2026 ప్రకారం, భారతదేశంలో ఏఐ ప్రతిభ నియామకాలు ఇయర్ ఆన్ ఇయర్ (వైటవై) 59.5% పెరిగాయి. ప్రపంచ ఏఐ కేంద్రంగా బెంగళూరు అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, ఏఐ ప్రతిభ నియామకాల వేగంలో మార్పును ఈ నివేదిక వెల్లడిస్తుంది. హైదరాబాద్ (ం51%) మరియు విజయవాడ (ం45.5%) వంటి నగరాల్లో ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో బలమైన వృద్ధి కనిపిస్తోంది. ఇది టైర్-2 మరియు టైర్-3 మార్కెట్లలో అవకాశాలు విస్తృతంగా వ్యాపిస్తున్నాయని సూచిస్తోంది. వివిధ పరిశ్రమలు, కంపెనీలలో ఏఐ వినియోగం పెరగడం, ఏఐ నిపుణుల కోసం డిమాండ్‌ను వేగవంతం చేస్తోంది. అన్ని స్థాయిల సంస్థలలోనూ ఏఐని వేగంగా స్వీకరించడం వల్ల ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో వృద్ధి చోటుచేసుకుంటోంది. మౌలిక సదుపాయాలు, పాలనా విధానాలు మరియు భారీ స్థాయి నిర్వహణ కోసం పెట్టుబడులు పెడుతూ, ఏఐ నిపుణులలో అత్యధిక వాటాను నియమించుకుంటూ భారీ సంస్థలు తమ అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నాయి. అదే సమయంలో, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు వేగంగా పుంజుకుంటున్నాయి; ఇవి ప్రాథమిక స్థాయి ప్రయోగాత్మకత మరియు సంస్థాగత స్థాయి స్వీకరణ మధ్య వారధిగా నిలుస్తున్నాయి. ఏఐ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, వివిధ పరిశ్రమల అంతటా ఏఐ నిపుణుల లభ్యత కూడా పెరుగుతోంది. తయారీ రంగంలో, భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ నిపుణుల సంఖ్య నాలుగు రెట్లు వృద్ధి చెందింది, ఇది 2025 నాటికి 2.0 శాతానికి చేరుకుంటుందని అంచనా. లింక్డ్‌ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్ మలై లక్ష్మణన్ మాట్లాడుతూ "వాస్తవ ప్రపంచ వినియోగానికి నేరుగా ముడిపడి ఉన్న ఏఐ ఏజెంట్లు మరియు ఉత్పాదకత సాధనాల వంటి అనువర్తిత ఏఐ నైపుణ్యాలలో మేము బలమైన

వృద్ధిని చూస్తున్నాము. ఇంజనీర్లకు, ఆచరణాత్మకమైన, ప్రత్యక్ష నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టడానికి మరియు ఏఐని రోజువారీ పనివిధానాలలో ఏకీకృతం చేయడానికి ఇది ఒక స్పష్టమైన సంకేతం. అన్ని పరిమాణాల పరిశ్రమలు, సంస్థలలో దీని స్వీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రయోగాల దశ నుండి ఆచరణ దశకు మారగలిగే వారే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఉత్తమ స్థితిలో ఉంటారు" అని అన్నారు.

అప్లైడ్ ఏఐ నైపుణ్యాల వైపు మళ్లడం అన్ని రంగాలలోనూ నియామకాలను పునర్నిర్మిస్తోంది

ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో, ఇంటిలిజెంట్ ఏజెంట్స్ ,ఆటోమేటెడ్ ఫీచర్ ఇంజనీరింగ్ వంటి నైపుణ్యాలకు ఎస్ఎంబి రంగంలో డిమాండ్ బలంగా వుంది . ఇది నిపుణులు తమ కెరీర్‌లను భవిష్యత్తుకు సిద్ధం చేసుకోవడానికి తప్పనిసరిగా పెట్టుబడి పెట్టాల్సిన సామర్థ్యాలను సూచిస్తుంది. తయారీ వంటి పరిశ్రమలలో, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ఏఐ ఏజెంట్లు మరియు ఏఐ ప్రాంప్టింగ్ కీలక నైపుణ్యాలుగా ఉద్భవిస్తున్నాయి. లింక్డ్‌ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్, మలై లక్ష్మణన్, పెరుగుతున్న ఏఐ అవకాశాలను ఇంజనీర్లు అందిపుచ్చుకోవడంలో సహాయపడే చిట్కాలను పంచుకున్నారు:

డిమాండ్‌లో ఉన్న ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోండి: మీ పరిశ్రమలోని యజమానులు ఎక్కువగా కోరుకుంటున్న ఏఐ సాధనాలు, డేటా, మరియు అనువర్తిత సమస్య-పరిష్కారం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టండి. మీ ఏఐ -ఆధారిత ఉద్యోగ అన్వేషణలో లక్ష్యంగా ఉండండి: మీ నైపుణ్యాలు ఉద్యోగ అవసరాలకు దగ్గరగా సరిపోయే విధులకు ప్రాధాన్యత ఇవ్వండి మరియు మీరు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో ముందుగానే అంచనా వేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగించండి. లింక్డ్‌ఇన్ జాబ్ మ్యాచ్ వంటి ఫీచర్లు, మీ ప్రొఫైల్ ఒక ఉద్యోగానికి ఎంతవరకు సరిపోతుందో చూపిస్తాయి. దీనివల్ల మీరు విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది.

వాస్తవ ప్రపంచ అప్లికేషన్ ను ప్రదర్శించండి: సమస్యలను పరిష్కరించడానికి , ఫలితాలను అందించడానికి మీరు ఏఐ పద్ధతులను ఎలా ఉపయోగించారో చూపించే ప్రాజెక్ట్‌లు, సాధనాలు మరియు ఉదాహరణలను హైలైట్ చేయండి. Loveable లేదా Replit వంటి మీరు ఉపయోగించే ఏఐ సాధనాల ద్వారా మీ నైపుణ్యాలను ధృవీకరించడం కూడా, యజమానులు మీ సామర్థ్యాలను త్వరగా చూడటానికి సహాయపడుతుంది.

ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఏఐ ప్రభావం



కృత్రిమ మేధస్సు తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ వ్యవస్థలో పెనుమార్పులు సంభవించబోతున్నాయని తాజా అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులు జనరేటివ్ ఏఐ ద్వారా అభివృద్ధి (ఆగ్మెంటేషన్) చెందే అవకాశం ఉందని ఈ పరిశోధన వెల్లడించింది. అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై చేసిన ఈ అధ్యయనం.. వేగంగా మారుతున్న భారతీయ జాబ్ మార్కెట్‌కు కూడా వర్తిస్తుంది. రాబోయే కాలంలో పని విధానంలో రాబోయే నిర్మాణాత్మక మార్పులకు సిద్ధంగా ఉండాలని పరిశ్రమలను ఈ నివేదిక హెచ్చరిస్తోంది.

భారతీయ వర్సిటీ భాగస్వామ్యం

మిన్నెసోటాలోని యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ థామస్, నార్త్ స్టార్ పాలసీ యాక్షన్ సంస్థలతో కలిసి భారత్‌కు చెందిన వోక్సెన్ విశ్వవిద్యాలయం ఏఐ రీసెర్చ్ సెంటర్ ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా రూపొందించిన 'GenAI Job Intelligence Dashboard'విధాన నిర్ణేతలకు, పరిశ్రమలకు దిక్సూచిలా మారనుంది. వోక్సెన్ ఎంబీఏ విద్యార్థులు సాక్షి పాఠక్, హేమాంగ్ జోషి ఈ డ్యాష్‌బోర్డ్ రూపకల్పనలో డా. అమిత్ కుమార్ బాల్, డా. పూజిత కొండపాకల మార్గదర్శకత్వంలో పాలుపంచుకున్నారు.

సంక్లిష్టమైన ఉద్యోగ డేటాను సులభంగా అర్థమయ్యేలా విశ్లేషించే ఈ ప్లాట్‌ఫామ్, ఏఐ ప్రభావం చూపే ఉద్యోగాలను గుర్తించడంలోనూ, మారుతున్న నైపుణ్య అవసరాలను ట్రాక్ చేయడంలోనూ సహాయపడనుంది. ఈ అధ్యయనం ప్రకారం, ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే ఆందోళన కంటే, పనుల స్వరూపం మారుతుందనే అంశాన్ని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. 'ఏఐ అంటే ఉద్యోగ నష్టం కాదు, పనుల పునర్నిర్వచనం, కొత్త అవకాశాల సృష్టి' అని వోక్సెన్ ఏఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్.కె పేర్కొన్నారు. ఏఐ సాంకేతికతకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మార్చుకోలేని సంస్థలు భవిష్యత్తులో వెనుకబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వర్క్‌ఫ్లో మార్పులు, డేటా ఆధారిత నిర్ణయాలు, ప్రతిభా వ్యూహాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రీ-స్కిల్లింగ్ అనివార్యం!

వ్యాపార సంస్థలు ఏఐని విస్తృతంగా అవలంబిస్తున్న తరుణంలో రీ-స్కిల్లింగ్ (మళ్లీ నైపుణ్యం పొందడం), మానవ వనరుల ప్రణాళిక, విద్యా విధానాల సమన్వయం అత్యవసరంగా మారాయి. విద్యాసంస్థలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వోక్సెన్ విద్యార్థుల మాదిరిగా నిజజీవిత డేటాతో పని చేస్తూ భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలని ఈ ప్రాజెక్టు స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఆవిష్కరణలకు, ఉద్యోగుల సంక్షేమానికి మధ్య సమతుల్యత పాటిస్తూ, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ అధ్యయనం ప్రభుత్వాలను, సంస్థలను కోరుతోంది.

స్మార్ట్ స్నాన యంత్రం

పొడవైన ఈ పాడ్‌లో తల కాస్తంత ఎత్తులో ఉండేట్లు పడుకున్నాక పైన మూత మూసుకుంటుంది. సగం వరకు గోరువెచ్చని స్వచ్ఛమైన నీరు నిండాక అత్యంత వేగంతో నీరు శరీరమంతా చిమ్ముతుంది. వేగం ధాటికి చర్మం మీది మట్టి, మృతకణాలు చెల్లాచెదురవుతాయి. ఈ నీటికి బ్యాక్టీరియావంటి హానికారక సూక్ష్మజీవులను చంపేసే ఔషధ గుణముంది. అసౌకర్యంగా అనిపిస్తే మనసును ఆహ్లాదపరచడానికి ఎదురుగా ఎల్ఈడీ తెరలు సిద్ధంగా ఉంటాయి. నచ్చిన పాట, సినిమా, సంగీతం వెనువెంటనే వినే ఏర్పాట్లు ఉన్నాయి. శరీర ఉష్ణోగ్రతకు తగ్గట్లు నీటి వేడిశాతం మారుతుంది. తుంపర్లు సైతం తమ వంతు కృషిచేస్తూ స్నానంచేసే వ్యక్తి బడలికను పోగొడతాయి. అత్యంత సూక్ష్మ బుడగలు చర్మం మీది మృతకణాలు, చెడు రసాయనాలు, జిడ్డును మటుమాయం చేస్తాయి. ఈ మొత్తం స్నానపర్వం 15 నిమిషాల్లోనే ముగుస్తుంది. శరీరంలో ఏ భాగంలో ఇంకా మురికి ఉండిపోయిందో అప్పటికప్పుడు తనిఖీచేసే బయోమెట్రిక్ స్కానర్లను సైతం ఈ వాషింగ్ మెషీన్‌లో అమర్చారు. దీంతో అసమగ్రంగా స్నానం కానిచ్చేశామన్న భావన అస్సలు కలగదు.

మూడింటి కలబోత

స్నానం, స్పా, ఆరోగ్య స్కానింగ్.. ఇలా మూడింటి కలబోతగా తయారైన ఈ వాషింగ్ మెషీన్‌కు మిరాయ్ నింజెన్ సెంటకుకీ అని పేరు పెట్టారు. జపనీస్ భాషలో మిరాయ్ అంటే భవిష్యత్తు, నింజెన్ అంటే మనిషి, సెంటకుకీ అంటే శుభ్రపరచడం. పూర్తిస్థాయిలో ఆటోమేటిక్‌గా పనిచేసే వ్యక్తిగత స్నానగదిలా ఇప్పుడిది ఇంటర్నెట్‌లోనూ హల్‌చల్ చేస్తోంది. 3 కోట్లరూపాయలు పెట్టి కొనే వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ఉన్నారని కంపెనీ అధికారప్రతినిధి సచికో మయాకురా చెప్పారు. విలాసవంత రిసార్ట్‌లు, లగ్జరీ హోటళ్లు, రెస్టారెంట్లు, వెల్‌నెస్ సెంటర్లు, సంపన్నులు దీనిని కొనేందుకు అమితాసక్తి కనబరుస్తున్నారని ఆమె వెల్లడించారు.

హ్యూమన్ వాషింగ్ మెషీన్ ఇది ధర 3 కోట్లు

అధునాతన సాంకేతికత, ఆవిష్కరణలకు నిలయమైన జపాన్‌లో మరో వినూత్న సాధనం రూపుదిద్దుకుని విశ్వవిపణిలోకి అడుగుపెట్టింది. హాయిగా నచ్చిన సంగీతం వింటూ, సినిమా చూస్తూ కేవలం 15 నిమిషాల్లో అత్యంత శుభ్రంగా స్నానం పూర్తిచేయాలనుకునే వారి కోసం ' ఏ సైన్స్ కో' సంస్థ ప్రపంచంలోనే తొలిసారిగా మానవ వాషింగ్ మెషీన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇటీవల ఒసాకా నగరంలో 'ఎక్స్‌పో-2025'లోనూ దీని నమూనాను ప్రదర్శించగా ఇప్పుడిది మార్కెట్లోకి వచ్చింది. దీని ధర మూడు కోట్ల రూపాయలు.

కష్టపడకుండా చక్కటి స్నానం

ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా స్నానంకానిచ్చేలా ఈ వాషింగ్ మెషీన్‌ను డిజైన్‌చేశారు. చూడ్డానికి యుద్ధవిమాన కాక్‌పిట్‌లాగా తోచినా ఇది వాస్తవానికి పారదర్శక పదార్థంతో చేసిన ఒక పాడ్. 2.3 మీటర్ల



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలమల్ల రంగారెడ్డి
www.localguidenews.com

‘ధురంధర్’పై శశి థరూర్ సంచలన విశ్లేషణ

తిరువనంతపురం: ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో వచ్చిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’పై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా స్పందించారు. దాదాపు ఎనిమిది గంటల నిడివితో కూడిన ఈ రెండు భాగాలను చూసిన ఆయన, ఇది అత్యంత భారీ స్థాయి సినిమాటిక్ అనుభవాన్ని అందించిందని కొనియాడారు. ముఖ్యంగా మొదటి భాగం కంటే రెండో భాగమైన ‘ధురంధర్ 2: ది రివెంజ్’ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. అయితే, చిత్రంలోని హింసను చూపించిన తీరుపై థరూర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కథా గమనానికి అవసరమైన దానికంటే ఎక్కువగా రక్తపాతం, క్రూరత్వం, అసహ్యకరమైన దృశ్యాలను మితిమీరి చూపించారని ఆయన విమర్శించారు. ఈ స్థాయి బీభత్సం, హింస చూపించకుండానే కథను ప్రభావవంతంగా చెప్పే అవకాశం ఉందని, ఈ గ్రాఫిక్ హింస భారతీయ సినిమాలో హద్దులు దాటినట్లుగా అనిపించిందని వ్యాఖ్యానించారు. దీనితో పాటు చిత్రంలోని రాజకీయ కోణాలు, ప్రచార ధోరణి అంశాలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత్-పాకిస్తాన్ సంబంధాలను చిత్రీకరించిన విధానం ప్రజల్లో విద్వేష భావాలను పెంచే ప్రమాదం ఉందని, అందుకే పాకిస్తాన్‌తో పాటు పలు గల్ఫ్ దేశాలలో ఈ సినిమాను నిషేధించారన్న వార్తలను ప్రస్తావించారు. తెరపై చూపిన ఉద్రిక్తతలు వాస్తవ ప్రపంచంలో రెండు దేశాల ప్రజల మధ్య చెడు భావాలను పెంచవచ్చని అన్నారు. మరోవైపు, ఇంటెలిజెన్స్ విభాగం కార్యకలాపాలను చూపించిన విధానంపై కూడా థరూర్ సందేహాలు లేవనెత్తారు. నిఘా విభాగం అధికారులతో తనకు ఉన్న వ్యక్తిగత పరిచయాల ప్రకారం వారి పని ప్రధానంగా సమాచార విశ్లేషణ, అంతర్గత చర్చలకే పరిమితమై ఉంటుందని, సినిమాలో చూపించినట్లుగా విదేశాల్లో బాంబు పేలుళ్లు, హై-రిస్క్ యాక్షన్ ఆపరేషన్లు నిజ జీవితంలో జరగవని చెప్పారు. అలాగే అజిత్ దోవల్ ఆధారంగా ఆర్. మాధవన్ పోషించిన ‘అజయ్ సన్యాల్’ పాత్ర సుదీర్ఘ కాలం పాటు ఒకే పదవిలో కొనసాగడం వాస్తవ విరుద్ధమని, అందుకే దీన్ని కల్పిత చిత్రంగానే చూడాలంటూ ముగించారు.

తుది ఘట్టం కోసం జనం ఎదురుచూపు!

బెంగళూరు: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మైసూర్ దసరా వేడుకల్లో జంబూసవారి కనువిందు చేయనుంది. ఈ ఘట్టంతో ఉత్సవాలు ముగియనున్నాయి. మైసూర్ ప్యాలెస్ నుంచి ప్రారంభమై బన్నీమండపం వరకు దాదాపు 5 కిలోమీటర్ల మేర ఈ శోభాయాత్ర సాగనుంది. ప్యాలెస్ బలరామ ద్వారం వద్ద బుధవారం మధ్యాహ్నం 1.36 నుంచి 1.56 గంటల మధ్య శుభ ముహూర్తంలో నంది ధ్వజానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ఈ మహోత్సవ ఊరేగింపును ప్రారంభించనున్నారు. ఈసారి జంబూ సవారిలో ప్రధాన ఆకర్షణగా నిలిచే 750 కిలోల బంగారు అంబారీని ‘ప్రశాంత’ అనే గజరాజు మొదటిసారి మోయనుంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 60 ఏళ్లు నిండిన ‘అభిమన్యు’ ఏనుగును బాధ్యతల నుంచి తప్పించడంతో ఈ మార్పు జరిగింది. ప్యాలెస్ ప్రాంగణంలో సాయంత్రం 4.10 నుంచి 4.35 గంటల మధ్య అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి దేవి ఉత్సవ మూర్తికి ముఖ్యమంత్రి పుష్పార్చన సమర్పించనున్నారు. ఈ ఘట్టంలో ఉప ముఖ్యమంత్రి జి. పరమేశ్వర, ఎంపీ, రాజవంశీకుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ ఒడయార్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి యతీంద్ర సిద్దరామయ్య తదితరులు పాల్గొననున్నారు. శోభాయాత్రలో కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పలు జానపద కళారూపాలు, ప్రభుత్వ అభివృద్ధిని చాటేలా కేవలం 15 జిల్లాలకు చెందిన శకటాలు పాలుపంచుకుంటున్నాయి. త్రివిధ దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శకటాలు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రాజవంశీకుడు యదువీర్ సాంప్రదాయబద్ధంగా ఉదయం 10 గంటల ప్రాంతంలో ప్యాలెస్‌లో ‘విజయ యాత్ర’ నిర్వహించి బన్నీ చెట్టుకు పూజలు చేయగా, ప్రసిద్ధ ‘వజ్రముష్టి కాళగ’ (కుస్తీ పోటీ) పలు కారణాల వల్ల ఆలస్యమైంది. ఇక ప్యాలెస్ ప్రాంగణంలోకి పాస్‌లు, టికెట్లు, గోల్డ్ కార్డులు ఉన్నవారికి మాత్రమే అనుమతి కల్పించారు. రాత్రి 7.30 గంటలకు బన్నీమండపం మైదానంలో కనులవిందుగా ‘టార్చ్‌లైట్ పరేడ్’,‘డ్రోన్ షో’ జరగనున్నాయి. నూతనంగా నియమితులైన గవర్నర్ సుధా యాదవ్ ఈ వేడుకలో గౌరవ వందనం స్వీకరించనుండగా, ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు హాజరుకానున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తన్వీర్ సేత్ అధ్యక్షత వహించనున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశించినా సరే దౌర్జన్యాలు జరుగుతున్నాయి



విశాఖపట్నం: ప్రజాస్వామ్యం మీద కూటమికి నమ్మకం లేదని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. సుప్రీంకోర్టు ఆదేశించినా సరే దౌర్జన్యాలు జరుగుతున్నాయని తెలిపారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ప్రశ్నించారు. విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. “న్యాయపరంగా పోరాడతాం. ఎవరికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. నిష్పక్షపాతంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి. కూటమి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. పోలీసుల అండతో వెన్నుపోటు పార్టీ గూండాలు రెచ్చిపోతున్నారు. కూటమి నేతల ప్రవర??తనపై జాలేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలి. కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు” అని తెలిపారు.

ఆమె... దుర్గం ఆమే దుర్గమ్మ

సృష్టికి మూలం స్త్రీ శక్తి. ఆ శక్తికి రూపమే నవరూప దుర్గ. నాడు మహిషాసురుణ్ణి సంహరించడానికి ప్రతిచోటా ప్రత్యక్షమైంది దుర్గ. నేడు తన పురోగతికి అడ్డంకి ఉన్న ప్రతిబాటా తనదిగా చేసుకుంది ఆధునిక మహిళ. బడిలో, పైరుమడిలో, కార్ఖానాలోటెక్ సంస్థల్లో, అంతరిక్ష కేంద్రాల్లో చదువు, విజ్ఞానం, ఆత్మవిశ్వాసం అనే ఆయుధాలతో ఆమె జయకేతం. పల్లెలు, చిన్న చిన్న పట్టణాల్లో సహస్ర చిహ్నాల సమస్త వృత్తుల్లో స్త్రీలు నవ దుర్గలుగా రాణిస్తున్నారు. ఈ విజయదశమి వేళ తెలుగు నేలపై నవశక్తికి విజయమాల. ‘నా ఆత్మవిశ్వాసమే నా ప్రథమ ఆయుధం’... ఇదీ నేటి మహిళ అంటున్న మాట. తన విజయాలతో చాటుతున్న మాట. నిజమే. ఆత్మవిశ్వాసానికి మించిన ఆయుధం లేదు. దానిని చేతబట్టి ముందుకు సాగేకొద్దీ స్త్రీలకు దారులు తెరుచుకుంటున్నాయి. కొత్త ఆయుధాలు చేతికి చిక్కుతున్నాయి. అలనాడు ముక్కోటి దేవతలు తమ శక్తులన్నింటినీ దారబోసి ఆయుధాలుగా మలిచి ఇస్తే అమ్మవారు మహిషాసురుడిని వధించిందట. కానీ, నేటి అమ్మాయిలు ఎవరి నుంచో ఆయుధాలు ఆశించడం లేదు. వారు సంహరించాల్సిన మహిషాసురుడూ ఒక రూపంలో లేడు. వివక్ష, అభద్రత, అసమానత, హింస, దురాచారం... ఈ మహిషాసురందరినీ సంహరించాలి. అందుకని స్త్రీలు తమ ఆయుధాలను తామే సమకూర్చుకోవాలి. ఈ విజయదశమి వేళ, మన చుట్టూ ఉన్న మహిళలను పరికిస్తే కాలంతో పాటు మారిన వారి అస్త్రధారణ, ఆ ఆయుధాలతో వారు సాధిస్తున్న విజయాలు స్పష్టంగా కనిపిస్తాయి.

కలం పట్టిన సరస్వతులు

వరంగల్‌కు చెందిన అనురాధ (32) సివిల్స్ కోచింగ్ తీసుకుంటూ, పార్ట్ టైమ్‌గా పిల్లలకు పాఠాలు చెబుతోంది. ‘మా నాన్న నన్ను పెళ్లి చేసుకోమన్నప్పుడు నా చేతిలో ఉన్న పెన్నే నన్ను కాపాడింది. ఆ చదువే నాకు ధైర్యాన్ని ఇచ్చింది. నా దృష్టిలో అజ్ఞానాన్ని, అణచివేతను ఎదిరించే అసలైన అస్త్రం ఈ పెన్నే’ అంటుందామె. ఒకప్పుడు ఆడపిల్ల చేతికి పుస్తకం అందడమే గగనం. కానీ ఇవాళ అదే పుస్తకం, పెన్ను ఆమె చేతిలో అత్యంత పదునైన ఆయుధాలుగా మారాయి. తరగతి గదుల నుంచి కోర్టు హాల్స్ దాకా స్త్రీలు తమ మేధోశక్తితో, కలం బలంతో సరికొత్త చరిత్ర రాస్తూ విజయం వైపు అడుగులు వేస్తున్నారు.

మౌస్ క్లిక్‌తో మార్కెట్ వేట

పండుగ హడావిడిలో ఇల్లంతా పిండివంటల వాసనలు వస్తుంటే డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ల్యాప్‌టాప్‌లో సీరియస్‌గా కోడింగ్ చేస్తోంది 24 ఏళ్ల లాస్య. ‘మా అమ్మమ్మ కాలంలో దసరా అంటే కొత్త బట్టలు, పిండి వంటలు.... నాకు మాత్రం ఈ దసరా పండుగ నా ఐటీ కెరీర్‌లో సాధించిన విజయానికి గుర్తు. ఈ ల్యాప్‌టాప్ నా చేతిలో లేకపోతే నేను ఇక్కడిదాకా వచ్చేదాన్ని కాదు‘ అంటుంది తను. ‘నా ల్యాప్‌టాప్ నా ఖడ్గం, నా గుర్రం, నా రాజ్యం అన్నీ ఇదే’ అంది నవ్వుతూ. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన సుజాత (42) గృహిణిగా ఉంటూనే తన స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ సాయంతో ఇంట్లోనే తయారుచేసిన ఆర్గానిక్ ప్రొడక్ట్స్‌ను ఆన్ లైన్ వేదికగా అమ్ముతూ సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ గా మారుతున్నారు. ‘ఒకప్పుడు నా ప్రపంచం వంటిల్లే. కానీ ఒక మంచి బిజినెస్ ఐడియా, నా చేతిలోని ఫోన్ నా ప్రపంచాన్ని మార్చేశాయి. ఇవాళ వేలాది మంది కస్టమర్లు నన్ను నమ్ముతున్నారు. నా ఫోనే నా బిజినెస్ అస్త్రం‘ అని గర్వంగా చెబుతున్నారామె. కోడింగ్ స్క్రీన్ల మీద కదిలే ఐటీ ఉద్యోగినుల వేళ్ల నుంచి, సోషల్ మీడియాలో బిజినెస్ చేసే గృహిణుల దాకా... ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్ లు నేడు మహిళల ఆర్థిక స్వేచ్ఛకు అజేయమైన ఆయుధాలుగా మారాయి. ఇంకా చె??పాలంటే ఎవరి దగ్గరైతే మంచి ఐడియా ఉందో వారి చేతిలో ఒక గాండీవం ఉన్నట్టే భావించాల్సి వస్తోంది.

స్టీరింగ్ వీల్ నుంచి మైక్రోస్కోప్ దాకా

ఆర్థిక స్వేచ్ఛతో పాటు తమ రాకపోకలపై స్వీయ నియంత్రణ నేటి స్త్రీలకు అసలైన రక్షణ కవచం. విజయవాడకు చెందిన రమ్య (28) ప్రతిరోజూ ఉదయాన్నే తన స్కూటీపై ఆఫీస్‌కు బయల్దేరుతుంది. ‘నాకు టూ వీలర్ నడపడం వచ్చాకే నాలో భయం పోయింది. ఎవరిపైనా ఆధారపడకుండా నా ప్రయాణాన్ని నేనే నిర్ణయించుకుంటున్నాను. ఈ స్టీరింగ్ వీల్ నా చేతిలో ఉంటే నా జీవితపు పగ్గాలు నా చేతిలో ఉన్నట్టే‘ అందామె. స్వయంగా డ్రైవ్ చేసే ఉద్యోగినులే కాదు రీసెర్చ్ ల్యాబ్స్‌లో మైక్రోస్కోప్‌లు పట్టి కొత్త ఆవిష్కరణలు చేస్తున్న శాస్త్రవేత్తలుగా, సరికొత్త స్టార్టప్ కంపెనీలను విజయవంతంగా నడిపిస్తూ మేనేజ్‌మెంట్ రంగానికి కొత్త పాఠాలు నేర్పుతున్న లీడర్లుగా, అంతరిక్షాన్ని గాలించే వ్యోమగాములుగా మహిళలు తమ రూపాన్ని మార్చుకున్నారు. నిర్ణయాలు తీసుకునే అధికారం, రిస్క్ తీసుకునే ధైర్యమే ఈ తరం నారీమణుల ప్రధాన ఆయుధాలుగా మారాయి. దసరా అంటే కేవలం పూజ గదిలో పాత వస్తువులను పెట్టి దండం పెట్టడం మాత్రమే కాదు. మన ఇంట్లో ఉంటూ నిత్యం అస్త్రధారణ చేసి, ఆయుధాలకు పదునుపెట్టుకుంటూ జీవితాల్ని గెలుస్తున్న మహిళల ప్రతిభను గుర్తించడం. వారి ఆత్మవిశ్వాసానికి సమాజం గౌరవమిచ్చినప్పుడే నిజమైన పండుగ శోభ. ఆయుధాలు ఇంటిని మాత్రమే కాదు దేశాన్ని నిర్మిస్తున్నాయి. ఆయుధాలు పట్టుకున్న ప్రతి మహిళే ఈ కాలపు దుర్గ.

1 ఎవరి మీదా ఆధారపడకుండా!

తెలంగాణలోని మేడ్చల్ ఆర్టీసీ కాలనీ, కృపాకాలనీ, వినాయక్‌నగర్... తదితర కాలనీలలో ఆటో సుజాత అంటే తెలియని వారుండరు. సెలవు రోజంటూ లేకుండా రోజూ ఆటో నడుపుతూ ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తుంది. ఆ చెత్తను డంప్ యార్డ్‌కు తరలిస్తుంది. మేడ్చల్ సర్కిల్‌లో పెయిడ్ ఆటో ట్రాలీ నడిపే కార్మికురాలు సుజాత. ఎనిమిదేళ్లుగా ఉదయం నాలుగు గంటలకే దినచర్యను మొదలుపెట్టే సుజాత, చెత్త సేకరణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఇద్దరు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలన్న తపనే కాదు, ‘ఎవరి మీదా ఆధారపడకుండా రెక్కల కష్టాన్ని నమ్ముకునే బతుకే సంతృప్తిని ఇస్తుంది’ అని చెబుతుంది.

2. చిన్నారిని వెంట తిప్పుతూ విధులు

తెలంగాణలోని మేడ్చల్ పోస్టాఫీస్‌లో సౌమ్య పోస్ట్ ఉమన్‌గా నాలుగేళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తోంది. నగరంలోని మౌలాలి ఆర్టీసీ కాలనీలో ఉండే సౌమ్య నిత్యం ట్రైన్‌లో మేడ్చల్‌కు వస్తూ స్టేషన్ నుంచి పోస్టాఫీస్‌కు యాక్టివాపై వస్తుంది. ఆమెకు 10 నెలల కుమారుడు ఉన్నాడు. కుమారుడిని ఇంట్లో వదిలే పరిస్థితి లేకపోవడంతో ఆమె తన ద్విచక్రవాహనాన్ని మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో పార్క్ చేసి ఇంటికి రైలు ద్వారా ప్రయాణం చేస్తుంది. కుమారుడిని ఇంటి నుంచి మేడ్చల్ వరకు చంకలో పెట్టుకొని, స్టేషన్‌లో దిగాక బాబును బేబీ క్యారియర్ బెల్ట్‌లో పెట్టుకొని తన విధులు నిర్వర్తిస్తోంది. రెండు చేతుల్లో బండి, ఓ బ్యాగులో లెటర్లు, ముందు భాగంలో కుమారుడు.. ఇంత కష్టం ఉన్నా ద్విచక్రవాహనంపై ఇంటింటికి వెళ్లి తపాలాను సకాలంలో అందజేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోంది.

3. మోటార్ మెకానిక్, బావుల మోటార్లు...

మోత్కూరుకు చెందిన గుగ్గిల్లపల్లి అరుణ డెబ్భై ఏళ్ల వయస్సులో మోటార్ మెకానిక్ రిపేరింగ్‌ను అలవోకగా చేస్తుంది. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు. ఐటీఐ చదివిన భర్త పాపిరెడ్డి ఎలక్ట్రికల్ మోటార్ వైండింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. భర్త ఒక్కరి కష్టంపైనే పిల్లల చదువు, పోషణ సాధ్యం కాదని ఆలోచన చేసిన అరుణ మెకానిక్‌గా మారింది. వ్యవసాయ ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, రీవైండింగ్, స్ప్రేచేసే పంపులు, వంట గ్యాస్ స్టౌల రిపేర్‌లో నైపుణ్యం పెంచుకుంది. యాభైఏళ్లుగా ఈ పనులు చేస్తున్నాను అని చెప్పిన అరుణ బావుల్లోని మోటార్ల రిపేరింగ్, రీవైండింగ్ పనులు చేసేటప్పుడు కాలిపోయిన కాపర్ వైరు మార్చడం మొదట్లో కష్టంగా ఉండేదని, ప్రాక్టీస్ మీద తర్వాత సులువుగా మారిందని తెలిపింది. పిల్లల పెళ్లిళ్లు చేసి, బాధ్యతలు తీరినా ‘మమ్మల్ని బతికించింది ఈ మెకానిక్ పనే’ అంటూ రోజుకు పది గంటలు రిపేర్ పనులు చేస్తుంటుంది అరుణ.

4. ఉపాధి మాత్రమే కాదు సేవ కూడా!

మచిలీ పట్నంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో ఎనిమిదేళ్లుగా ఆయాగా పనిచేస్తోంది సరోజనమ్మ. భర్త పదిహేనేళ్ల క్రితం మరణించాడు. భర్త తల్లితో పాటు, తను, తన కూతురు బతకడానికి ఊళ్లోనే భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ, గేదెలను మేపుతూ, వాటి పాలు అమ్ముకుంటూ జీవించేది. కూతురుకు మంచి చదువు చెప్పించాలంటే ఆ కష్టం సరిపోదనిపించేది. తెలిసిన వాళ్లు హాస్పిటల్‌లో పని ఇప్పిస్తే ఆయాగా చేస్తున్నాను. ఇప్పుడు నా కూతురు చదువుకుని, ఉద్యోగం చేస్తోంది’ అని ఆనందంగా వివరించింది సరోజనమ్మ. హాస్పిటల్‌లో ఫ్లోర్ ఊడ్వడం, తుడవడం.. వంటి పనులే కాదు స్వచ్ఛందంగా రోగులకు సేవ కూడా చేస్తూ అందరి మెప్పు పొందుతోంది.

5. యువతకు స్ఫూర్తి

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన నాగయ్య, సాలవ్వల కూతురు పుట్టి గంగవ్వ. పక్క ఊరు శెట్పల్లి సంగారెడ్డికి రోజూ సైకిల్ మీద వెళ్లి పదో తరగతి వరకు, ఆ తర్వాత లింగంపేట మండల కేంద్రానికి వెళ్లి ఇంటర్మీడియట్ చదివింది. బైకు, ట్రాక్టర్, లారీ .. నడపడం నేర్చుకుంది. ఇంటి దగ్గరే ఉంటూ వ్యవసాయ పనులకు, అలాగే ట్రాక్టర్, కారు, లారీ డ్రైవర్‌గా వెళుతుండేది. నాలుగేళ్ల పాటు రైస్‌మిల్‌లో ఆపరేటర్‌గా పనిచేసింది. ఎనిమిదేళ్ల కిందట పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు, ట్యాంకర్లు సరఫరా చేయడంతో గ్రామంలో డ్రైవింగ్ లైసెన్సు ఉన్న గంగవ్వను ట్రాక్టర్ డ్రైవర్‌గా నియమించారు. దీంతో ట్రాక్టర్ నడుపుతూ చెత్త సేకరణ పనులు చూసుకుంటుంది. నిచ్చెన సాయంతో స్తంభాలు ఎక్కి విద్యుత్ దీపాలను సరిచేస్తుంది. తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకుంది. అనారోగ్యంతో ఎనిమిదేళ్ల కిందట తండ్రి నాగయ్య ఏడాది కిందట తల్లి సాలమ్మ మరణించారు. గంగవ్వ డ్రైవర్‌గా చేస్తూనే వ్యవసాయ పనులు కూడా చేస్తుంది. లింగంపేట మండల కేంద్రానికి వెళ్లాలన్నా, ఎల్లారెడ్డి పట్టణానికి వెళ్లాలన్నా గంగవ్వ బైకు తీసుకుని వెళ్లి పనులు చేసుకుని వస్తుంది. సొంతంగా ఎదిగి, గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలిచింది.

6. తండా నుంచి నగరానికి...

కష్టంతో సొంతింటి వరకుఆమె పేరు లఖావత్ కమల. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ సమీపంలోని తిమ్మంపేట తండావాసి లఖావత్ కమలకు 16 ఏళ్ల వయసులో పెళ్లైంది. పెళ్లయిన కొంతకాలానికే భర్త మోహన్ తో కలిసి ఊరిని వదిలి నగరానికి వచ్చింది. భర్త మోహన్ కూలి పనులకు వెళ్లేవాడు. ఇద్దరు పిల్లలు పోషణతో పాటు హనుమకొండలోని దర్గా శాస్త్రినగర్‌లో స్థలం కొనుగోలు చేసి సొంతింటిని నిర్మించుకున్నారు. ఒకప్పుడు అద్దె ఇంట్లో ఉంటూ రేపటి జీవితం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందిన కుటుంబం.. నేడు సొంతింట్లో గౌరవంగా జీవిస్తోంది. పుట్టి పెరిగిన తండాలో రెండెకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ట్రాక్టర్, బైక్ సమకూర్చుకున్నారు. క్రమంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి సొంతింటిని నిర్మించుకుంది. పని మనిషిగా మొదలైన ఆమె ప్రయాణం.. ఇంటి మనిషిగా ఎదిగే స్థాయికి చేరింది.

7. బతుకు బండికి ఆత్మాభిమానమే చక్రం

మహిళలు అంతగా ఆసక్తి కనపరచని స్వచ్ఛ ఆటోడ్రైవర్‌గా అవతారమెత్తి కుటుంబ పోషణలో తానూ సగమై నిలిచింది కంది మమత. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి చెందిన కంది మమత కుటుంబ పోషణ నిమిత్తం స్వచ్ఛ ఆటో డ్రైవర్ కమ్ ఓనర్ స్కీంలో చేరి తానే స్వయంగా ఆటోను నడిపిస్తూ, సమీపంలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తోంది. భర్త సంతోష్ గర్రెపల్లి గ్రామంలోనే విగ్రహాల తయారీతో ఉపాధి పొందుతున్నాడు. ఆదాయం సరిపోక ఇబ్బందులను ఎదుర్కొంటుండంతో సొంతంగా స్వచ్ఛ ఆటో డ్రైవర్ కమ్ ఓనర్‌గా మారింది. రోజూ తెల్లవారు జాము 4.30 గంటలకే గర్రెపల్లి నుంచి కరీంనగర్‌కు 18 కిలోమీటర్ల దూరం ఆటోను నడుపుకొంటూ వచ్చి, తనకు కేటాయించిన 25వ డివిజన్ లో తానే స్వయంగా ఇంటింటికి తిరుగుతూ సేకరించిన చెత్తను మధ్యాహ్నం 12 గంటలకు డంప్‌యార్డ్‌కి తరలించి, తిరిగి ఇంటికి వెళుతుంది. ఇలా రోజూ కనీసం 50 కిలోమీటర్ల మేర ఆటో నడిపి మధ్యాహ్నానికి ఇంటికి చేరుతుంది. ‘ఆడోళ్లు ఆటో నడుపుడేంది’ అంటూ వినిపిస్తున్న వ్యాఖ్యలు పట్టించుకోకుండా... ‘అమ్మయినా ఆటో నడుపుతోంది చూడు’...అంటూ పోత్సహించే మాటలే తాను వింటానంటూ చిరునవ్వుతో తన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

8. ప్రయాణికుల రక్షణ కోసం నిలబడి...

లక్ష్మీ కళ్యాణి మొదట గృహిణిగానే ఉండేది. కుటుంబ పోషణ, పిల్లల చదువుల్లో తనూ భాగం అవ్వాలంటే సంపాదన తప్పదు అనుకుంది. డిగ్రీ వరకు చదువుకుంది. ‘కానీ, ఏ పనిని ఎంచుకోవాలో మొదట తెలిసేది కాదని, ఏ ఉద్యోగం చేయాలా అని ఆలోచించినప్పుడు పేపర్‌లో మహిళా కానిస్టేబుళ్ల నియామకం ప్రకటన కనపడడంతో అప్లై చేయడం, అర్హత స్యాధించడమే కాదు, ఉద్యోగంలో చేరి పదమూడేళ్లు అయ్యింది. పండగల సమయంలో సొంత ఊళ్లకు వెళ్లేవారితో బస్టాండ్లు రద్దీగా ఉంటాయి. ప్రస్తుతం విజయవాడ బస్టాండ్‌లో డ్యూటీ చేస్తున్నాను. పిల్లలను, వృద్ధులను అలెర్ట్ చేయడం, ఎవరూ ప్రమాదాల బారిన పడకుండా, వారు సురక్షితంగా వెళ్లేలా.. ట్రావెల్ ఎస్కార్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. రోజుకు ఎనిమిది గంటల డ్యూటీ. వీటి తర్వాత ప్రభుత్వ కార్యక్రమాలని, ఊరేగింపు, సభలు.. వంటి సమయాల్లోనూ మా విధులు ఉంటాయి. రద్దీని తట్టుకుంటూ జనాల రక్షణ కోసం మేం నిలబడాలి. షిఫ్ట్‌ల వారీగా చేసే ఈ పనిలో సవాళ్ల కన్నా, జీవితం నేర్పిన పాఠాలు, వాటి నుంచి అందిన శక్తి అత్యుత్తమైనదిగా భావిస్తాను’ అంటుంది.

9. పరిశీలనతోనే మెకానిక్ పనులు

మోత్కూరు పట్టణానికి చెందిన పెద్ది మంగమ్మ, కృష్ణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. భర్త కృష్ణ గత 40 సంవత్సరాల నుంచి విద్యుత్ మోటార్ మెకానిక్ షాపు నిర్వహిస్తున్న ఉపాధి పొందుతున్నాడు. కృష్ణ వద్ద మోటార్ మెకానిక్ నేర్చుకున్న పలువురు యువకులు బయటకు వెళ్లి సొంతంగా పనులు చేసుకుంటున్నారు. దీంతో షాపు నిర్వహణ భారం భర్తపై పడుతున్న తీరును గమనించింది. భర్తకు మెకానిక్ పనులను రోజూ పరిశీలిస్తూ ఉండేది. చిన్న చిన్న మోటారు మెకానిక్ పనులు చేస్తూ చేదోడు వాదోడుగా ఉండేది. ‘విద్యుత్ మోటార్ల రీవైండింగ్, స్టాటర్ల స్యాండ్లు పనులు జాగ్రత్తగా చూస్తు నేర్చుకున్నాను. రోజురోజుకు టెక్నాలజీ పెరగడంతో సబ్‌మెర్సిబుల్ మోటార్ల వినియోగం ఎక్కువ కావడం అయ్యింది. దీంతో సబ్‌మెర్సిబుల్ మోటర్ల మెకానిజం కూడా నేర్చుకున్నాను. ఫ్యాన్లు, స్టాటర్లు, కాలిపోయిన బాగాలను వైండింగ్‌లను ఇప్పి, తిరిగి రీ వైండింగ్ చేయడం, క్లీనింగ్ చేసి పేపర్ సెట్ చేసేదాన్ని. ఇలా విద్యుత్ మోటార్ల రీవైండింగ్ .. పనులలో మంచి నైపుణ్యం వచ్చింది. దీంతో 20 ఏళ్లుగా మోటార్ మెకానిక్ పనులు సులువుగా నిర్వహిస్తున్నాను. మావారికి పని భారం తగ్గింది. ఆదాయం పెరిగింది. పిల్లలను మంచిగా చదివించుకున్నాం. మా అబ్బాయి పోలీస్ కానిస్టేబుల్, ఒక కూతురు నర్సు, మరో కూతురు టీచర్‌గా పనిచేస్తూ గౌరవంగా జీవిస్తున్నారు. ఇదంతా పని నేర్చుకొని, కుటుంబానికి అండగా నిలవడం వల్లనే. నాకెందుకు అనుకుంటే ఈ రోజు ఈ విధంగా ఉండేవాళ్లం కాదు’ అని తెలిపింది మంగమ్మ.

రాష్ట్ర అటవీశాఖ సమగ్రాభివృద్ధికి
రూ.1,270 కోట్ల సాఫ్ట్ లోన్లు
ఐదేళ్ల కాలానికి గాను డిసెంబర్ నుంచి
అందుబాటులోకి..
ఆరు సర్క్యూట్లలో రూ.495 కోట్ల వ్యయంతో
ఎకో టూరిజం ప్రాజెక్టులు
అమ్రాబాద్, కవ్వాల్‌లలో రెండు టైగర్
ప్రొటెక్షన్ ఫోర్స్‌లు

అడవికి ఊతం.. జైకా రుణం

హైదరాబాద్: తెలంగాణ అటవీశాఖ సమగ్రాభివృద్ధికి సంబంధించి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా)నుంచి ఐదేళ్ల కాలానికి గాను రూ.1,270 కోట్ల విలువైన సాఫ్ట్ లోన్లు (అతి తక్కువ వడ్డీ లేదా వడ్డీ రహిత) ఈ ఏడాది డిసెంబర్‌లో అందుబాటులోకి రానున్నట్టు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్, అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్--హెచ్‌వోఎఫ్ఎఫ్) వినయ్‌కుమార్ వెల్లడించారు. రాష్ట్రంలో అటవీ రంగ ఆధునీకరణ, పర్యావరణ సమతుల్యత పరిరక్షణలో ఈ అంతర్జాతీయ సహాయం ఎంతో కీలకమని తెలిపారు. ఇందులో భాగంగా ఎకో టూరిజం అభివృద్ధి, టైగర్ రిజర్వ్‌ల బలోపేతం, వన్యప్రాణి సంరక్షణ, పట్టణ అటవీ అభివృద్ధి, క్షీణించిన అడవుల పునరుద్ధరణ, అటవీ అగ్నిప్రమాదాల నివారణ వంటి కీలక పనులపై

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

దసరా వేడుకల్లో ఆత్మీయ పలకరింపు.

పీఏసీఎస్ చైర్మన్ భీమ్ శెట్టి అనిల్ కు శుభాకాంక్షలు

లోకల్ గైడ్/తాండూర్: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని యాలాల్ పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌శెట్టి అనిల్‌కు అక్కంపల్లి గ్రామ పెద్దలు దసరా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఆయనను ఆత్మీయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను గుర్తుచేసుకుంటూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సోదరభావం, ఐకమత్యం మరింత బలపడాలని కోరుకున్నారు. గ్రామ పెద్దలు తనను కలిసి శుభాకాంక్షలు తెలపడం పట్ల పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌శెట్టి అనిల్ సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అమరవీరుల త్యాగాలకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళి-వరంగల్ సీపీ ఎన్. శ్వేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(లోకల్ గైడ్ న్యూస్) : అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘన నివాళులర్పించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.హనుమకొండలోని అశోక జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకుంది. అక్కడ అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అమర వీరులకు నివాళులర్పించారు. దేశ భద్రత, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రజలకు తెలియజేయడం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సాహసాన్ని, అంకితభావాన్ని స్మరించుకోవడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి పరిపాలన రాయల ప్రభాకర్ రావు, మిగతా అడిషనల్ డిసిపి, సురేష్, శ్రీనివాస్, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఊట్లపల్లిలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు

భక్తిశ్రద్ధలతో భవానీల ఇరుముడి సమర్పణ, అన్నసంతర్పణ

కోలాటాలు, భజనల నడుమ కన్నులపండువగా దుర్గమ్మ శోభాయాత్ర

అంకమ్మ చెరువులో ఘనంగా అమ్మవారి నిమజ్జనం

లోకల్ గైడ్ : అశ్వారావుపేట : మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకలు వైభవంగా జరిగాయి. గురుభవాని గుత్తుల గోవింద్ నేతృత్వంలో అమ్మవారి సన్నిధిలో భవానీ భక్తులు నిష్ఠతో ప్రత్యేక పూజలు ఆచరించి, ఇరుముడి సమర్పణ కార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఆకట్టుకున్న సాంప్రదాయ కోలాటాలు -- హోరెత్తిన నామస్మరణ సాయంత్రం అమ్మవారి నిమజ్జన మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో భారీ శోభాయాత్రను నిర్వహించారు. భవానీ భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణలు, డప్పు వాయిద్యాలు, ఆధ్యాత్మిక గీతాల నడుమ ఊట్లపల్లి పురవీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు, యువతుల సాంప్రదాయ కోలాట విన్యాసాలు, భక్తుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపు అనంతరం గ్రామ సమీపంలోని అంకమ్మ చెరువులో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, భక్తిభావంతో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ?ఈ కార్యక్రమంలో గురుభవాని గుత్తుల గోవింద్ తో పాటు ప్రముఖులు బండారు సుబ్బారావు, కపిలేశ్వరపు లక్ష్మీనారాయణ, పెద్ద సంఖ్యలో భవానీ దీక్షాపరులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముగిసిన జై బీమ్ ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ టోర్నమెంట్...

ముంబై ఇండియన్స్ టీం కు మొదటి బహుమతిని అందించిన బోడంపాటి రవీందర్ రెడ్డి..

చెన్నైసూపర్ కింగ్ టీంకు రెండ వ బహుమతి అందించినపారిశ్రామిక వేత కేకే కృష్ణ....

విజేతలకు మెమెంటోస్ అందించిన బోరిగ నరేందర్..

లోకల్ గైడ్ న్యూస్ 21 కొండుర్గ్ : యువతలో పట్టుదలకు అలుపెరుగని నిరంతర సమిష్టి పోరాటానికి నిదర్శనం క్రికెట్ నేటి సమాజ్యంలో చిన్నల నుండి వయస్సు మళ్ళిన పెద్దల వరకు క్రికెట్ ఒక. పెద్ద సంబరాల ఆటల పండగ నీ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు మరి ముక్యంగా యువతలో క్రికెట్ అంటే ఎంత పెద్ద ప్యాశ్యనో మనమందరం ప్రత్యక్షంగా చూస్తున్నాం, నేటి సమాజ్యంలో కొంత మంది యువత కేవలం మొబైల్ ఫోన్ కి పరిమితం అయ్యి దినసరి వారు వారి పనులు కూడా సమయం కేటాయించి సందర్భాలు చాలా ఎక్కువే ప్రతి సంవత్సరం , కొండుర్గ్ యువజన సంఘం సబ్యులు దేశ అత్యంత ప్రముఖ మైన నేత డా..బీమ్ రావు అంబేద్కర్ గారి పేరున ,జై బీమ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రతియేట నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత యువతలో ,దాగిన గుర్తింపును వెలికి తీస్తూ ప్రపంచానికి ఎలుగెత్తి చాటటం చాలా ఆదర్శ ప్రాయమైన గొప్ప విషయం దసరా పండగ సందర్భంగా ఈనెల 16 వ తేదీన కొండుర్గ్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లూర్డ్ నగర్ లో శాసన మండలి సభ్యులు నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఈ టోర్నమెంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించగా ఆరు రోజుల పాటు హోరా హోరీగా సాగిన ఆటో నేడు రెండు టీంలు విజేతలుగా నిలుస్తూ ముగిశాయి ,, విజేతగా మొదటి స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్ టీమ్ కు ముఫై వేల రూపాయల నగరు బహుమతిని బిఆర్ ఎస్ నాయకులు బోడంపాటి రవీందర్ రెడ్డి అందించగా, ప్రముఖ పారిశ్రామిక వేత్త కేకే కృష్ణ రెండవ బహుమతిని చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఇరవై వేల రూపాయల బహుమతిని,అందించారు,ఆటలో చక్కటి ప్రతిభ.కనబరిచిన విజేతలకు నియోజక వర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరిగే నరేందర్,మెమింటోస్ బహుకరించారు..ఈకార్యక్రమానికి ముక్య అతిథులుగా షాద్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, కొందుర్గు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరప్రసాద్ సార్ కేకే కన్వక్షన్స్,అధినేత కేకే కృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాడిగేళ్ల మహేందర్ బోరిగ నరేందర్ జిబి కృష్ణ గౌడ్ గోవర్ధన్ గౌడ్ బీమారం మానయ్య దేవాదాయశాఖ చైర్మన్ కావలి లక్ష్మయ్య భోజ్జి గారి నరసింహ గుట్ట రాజు కనక శేఖర్ దుర్గని శీను జోసఫ్ రెడ్డి చిట్యాల శ్రీను బొజ్జిగారి శ్రీను కరేట్ రమేష్ వేణు గౌడ్ నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు అండగా ఉంటా

పేదలు ఉంటున్న భూములపై పెద్దల కన్ను పడింది

సీలింగ్ యాక్ట్‌లో ఉన్న భూముల్లో నిర్మాణాలు

జరిగాయి, ఈ ప్రభుత్వంలో పర్మిషన్లు వచ్చాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(లోకల్ గైడ్ న్యూస్)

:వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి, పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వాలి, గుడిసెవాసులను బెదిరిస్తున్నారు, స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారు.మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్. వడ్డేపల్లి..... వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, పేదల పొట్టగొట్టాలని చూస్తే సహించేది లేదని మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ స్పష్టం చేశారు. బుధవారం రోజున హన్మకొండ వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో వైఎస్సార్ నగర్ గుడిసెవాసులు వినయ్ భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు తమను బెదిరిస్తున్నారంటూ బాధితులు ఆయనకు ఒక లిఖితపూర్వక వినతిపత్రాన్ని అందజేసి, న్యాయం చేయాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.వైఎస్సార్ నగర్‌లో పేద ప్రజలు నివాసముంటున్న భూములపై కొందరు బడా బాబులు, పెద్దల కన్ను పడిందని విమర్శించారు.సీలింగ్ యాక్ట్‌లో ఉన్న ఈ భూముల్లో జరిగిన నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో ఎటువంటి అనుమతులు రాలేదని, ఇప్పుడు ఈ కాంగ్రెస్ పాలనలో కొన్ని నిర్మాణాలకు అనుమతులు వచ్చాయంటే ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతి పరులతో ములాఖత్ అయ్యారని అర్థమవుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో పేదలకు మేలు చేయడం పక్కనబెట్టి, వారి గుడిసెలను దౌర్జన్యంగా కూల్చుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు గుడిసెవాసులను నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆ విలువైన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.పేదలను బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గుడిసెవాసులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ నగర్‌లో నివసిస్తున్న అర్హులైన గుడిసెవాసులందరికీ తక్షణమే ప్రభుత్వ పట్టాలు పంపిణీ చేయాలని, వారందరికీ అక్కడే పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేద ప్రజల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో పోరాడుతుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము విశ్రమించబోమని దాస్యం వినయ్ భాస్కర్ ఈ సందర్భంగా గుడిసెవాసులకు పూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ కాలనీవాసులు, మహిళలు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

26 ఏళ్ల సంప్రదాయానికి కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ చేయూత!

లోకల్ గైడ్ అక్టోబర్ 21 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం గ్రామం ఉప్పరపల్లి లో ఉప్పరపల్లి రావణ వధ ప్రతిమ విరాళం.. యువత యూత్ క్లబ్‌కు ప్రోత్సాహం. గ్రామాన్ని సొంత ఊరుగా భావిస్తూ సేవా కార్యక్రమాలకు అండ. గత ఏడాది సైతం సహకారం.. సమ్మయ్యగౌడ్ ఔదార్యంపై గ్రామస్థుల హర్షం. కేసముద్రం: గ్రామీణ సంప్రదాయాల పరిరక్షణకు, యువత నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రోత్సాహానికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ తనవంతు సహకారం అందిస్తున్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 26 ఏళ్లుగా కొనసాగుతున్న రావణ వధ కార్యక్రమానికి ఈ ఏడాది సైతం రావణ వధ బొమ్మను విరాళంగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. గత ఏడాది కూడా బొమ్మకు విరాళం అందించిన ఆయన, వరుసగా యువత కార్యక్రమానికి అండగా నిలవడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పరపల్లి గ్రామాన్ని తన సొంత గ్రామంగా భావిస్తూ పలు సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సమ్మయ్యగౌడ్‌కు యువత యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. యువత యూత్ క్లబ్ అధ్యక్షుడు తండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామంలో గత 26 ఏళ్లుగా యువత ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇన్నేళ్లుగా కార్యక్రమాన్ని కొనసాగించడంలో గ్రామ ప్రజలు, పెద్దలు, దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ముఖ్యంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ గత ఏడాది కూడా రావణ వధ బొమ్మకు విరాళం అందించారని, ఈ ఏడాది కూడా రావణ వధ ప్రతిమను ఇచ్చి మా యువత యూత్ సహకరించి యువతకు ప్రోత్సాహాన్ని అందించారని కొనియాడారు. ఇలాంటి సహకారం యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని, గ్రామంలో నిర్వహించే సేవా, సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని అన్నారు. సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో యువత ఐక్యంగా ముందుకు వచ్చి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేయడం సంతోషకరమని తెలిపారు. ఉప్పరపల్లి గ్రామాన్ని తాను సొంత గ్రామంగా భావిస్తానని, గ్రామ ప్రజలతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని పేర్కొన్నారు. యువత నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందించడంతోపాటు భావితరాలకు మన సంప్రదాయాలను పరిచయం చేస్తాయని అన్నారు. ఉప్పరపల్లిలో జరిగే ప్రజోపయోగ, సేవా, సాంస్కృతిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షుడు తండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు జెనిగల అనిల్, బోసగిరి జ్యోతి రమేష్, కంచ రాజు, పలుస పద్మ వెంకన్న, తండ సంపత్, సీనియర్ నాయకులు బందరు దయాకర్, తండ వెంకటేశ్వర్లు, ఎటురోజు సత్యనారాయణ, నాలాగుర్తి ఉప్పలయ్య, కట్ల పాపయ్య, పబ్బతి సారంగం, శాగంటి రాములు, అడపా రమేష్, టేకుల శ్రీకాంత్, ఎం.డి. షబ్బీర్, గుండా కమలాకర్, కార్తీక్, రాజేష్, అల్లావుద్దీన్, రహీమ్, నగేష్, రాంబాబు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు..

పోలీసు అమరులకు ఘన నివాళి

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం-

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(లోకల్ గైడ్ న్యూస్) : అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లోని అమరుల స్తూపం వద్ద హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ పోలీసు అమరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్, అమరవీరుల కుటుంబ సభ్యులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా , వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆదేవిదంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధినిర్వహణలో ఇప్పటివరకు 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేనివని, వారి సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరుల కుటుంబ సభ్యులతో కలిసి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు, అమరుల కుటుంబాల సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉన్నదని కమిషనర్ తెలిపారు, ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపి అమరుల కుటుంబాలకు గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి పరిపాలన రాయల ప్రభాకర్ రావు, మిగతా అడిషనల్ డిసిపిలు బాలస్వామి, సురేష్, శ్రీనివాస్, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెల్లంపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న రొటీన్ ఇమ్యునైజేషన్ (క్రమం తప్పకుండా నిర్వహించే టీకాల కార్యక్రమం)ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు అందుతున్నాయా, టీకాల కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను పర్యవేక్షించారు. అర్హులైన చిన్నారులందరికీ పూర్తిస్థాయిలో టీకాలు అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం త్వరలో ప్రారంభించనున్న నూతన నడికూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని తరలించే ప్రక్రియను పరిశీలించారు. నూతన ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రజలకు వైద్య సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయంతో సేవలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, టీకాల కార్యక్రమంతో పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\